PEOPLES DAIRY
RNI NO: TEL/TEL/2009/28544
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు
మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరలు కావలెను
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...
9493019044, 9618509859
పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | సంచిక : 55 | Vol : 15 | Issue : 55 | Editor : KONDAPARTHI KIRAN | CELL:9493019044 | కరీంనగర్, శనివారం 28 జూన్ 2025 | Karimnagar, Saturday 28 June 2025 | TELANGANA & ANDHRA PRADESH | పేజీలు : 08 | వెల రూ : 4-00 | Pages : 08 | Price : 4-00

# ఇష్టం వచ్చినట్టు వాగొద్దు!




- నోరు అదుపులో పెట్టుకోకపోతే చర్యలు తప్పవట
- నేతల వివాదాస్పద వ్యాఖ్యలపై అధిష్టానం గుర్రు
- పార్టీకి నష్టం జరిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించం
- స్థానిక సంస్థల ఎన్నికల వేళ జాగ్రత్తగా వ్యవహరించండి
- సీఎం రేవంత్‌రెడ్డికి అన్నింట్లో సహకరించండి
- గీత దాటితే ఊరుకునేది లేదు...
- కాంగ్రెస్ పెద్దల నుంచి వార్నింగ్

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** తెలంగాణ కాంగ్రెస్ నేతల వివాదాల పై కాంగ్రెస్ అధినాయకత్వం ఆగ్రహంగా ఉంది. పార్టీ కలిసి కట్టుగా ముందుకు సాగాల్సిన సమయంలో సొంత పార్టీ నేతల వివాదాస్పద వ్యాఖ్యలు.. వర్గ పోరు పైన సీరి యస్ గా ఉంది. తాజాగా చోటు చేసుకున్న పరిణామాల పైన ఒక మంత్రికి ఏఐసీసీ చీఫ్ ఖర్గే హెచ్చరిక చేసారు. పార్టీలో క్రమశిక్షణ ముఖ్య మని తేల్చి చెప్పారు. వివాదాస్పద వ్యాఖ్యలు.. సొంత నిర్ణయాలతో పార్టీని ఇబ్బంది పెడుతున్న ఇతర నేతలను ఢిల్లీకి పిలిపించేందుకు రంగం సిద్దమైంది. పార్టీని ఇబ్బంది పెట్టేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ లో కొద్ది రోజులుగా నేతల వివాదాస్పద వ్యాఖ్యల పైన హైకమాండ్ గుర్రుగా ఉంది. తాజాగా చోటు చేసుకున్న పరిణామాల పైన పార్టీ పరిశీలకుల ద్వారా నివేదికలు తెప్పించు కున్న పార్టీ నాయకత్వం నేరుగా వారితో మాట్లాడుతోంది. సుదీర్ఘ పోరాటం తరువాత అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ... ప్రత్యర్థి పార్టీలకు అవకాశం ఇచ్చే విధంగా వ్యవహరించటం ఏంటని మండి పడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం అవుతున్న సమయంలో సొంత పార్టీ నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు... ఫిర్యాదులు చేసుకోవటాన్ని పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. తెలంగాణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసిన పార్టీ హైకమాండ్ ఇక్కడ జరుగుతున్న పరిణామాలను సూక్ష్మ స్థాయిలో పరిశీలిస్తోంది.

తెలంగాణలో వచ్చిన అధికారాన్ని.. వచ్చే ఎన్నికల్లోనూ నిలబెట్టుకొనే విధంగా ఉండాలని పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక కీలక మంత్రికి నిర్దేశించినట్లు సమాచారం. అదే సమయంలో మంత్రి వర్గంలో చర్చించి వెల్లడించాల్సిన నిర్ణయాలను ముందుగానే ప్రకటనలు చేస్తున్నారనే ఫిర్యాదుల పైనా హైకమాండ్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముఖ్యమంత్రి రేవంత్ ప్రణాళికా బద్దంగా వెళ్తున్న సమయంలో పార్టీ నేతలు సహకరించాల్సిందేనని హైకమాండ్ తేల్చి చెప్పింది. పార్టీలో క్రమశిక్షణ ముఖ్యమని క్లారిటీ ఇచ్చింది. ఎప్పటికప్పుడు పార్టీ రాష్ట వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్ నుంచి అధినాయకత్వం నివేదికల ద్వారా పరిస్థితిని గమ నిస్తోంది. ఎవరు పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. వచ్చే వారం పార్టీలో తమ వ్యాఖ్యలతో వివాదాలకు కారణమైన మరో ఇద్దరు నేతలను ఢిల్లీకి పిలిపించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాష్ట వ్యవహారాల పైన పార్టీ నాయకత్వం సీరియస్ గా ఉందనే సమాచారం కీలక పరిణామంగా భావిస్తున్నారు.

# కోల్‌కతాలో మరో ఘోరం...

- లా విద్యార్థినిపై కళాశాలలోనే గ్యాంగ్ రేప్
- పోలీసుల అదుపులో నిందితులు
- నగరంలో కలకలం రేపిన ఘటన
- జూనియర్ వైద్యురాలిపై జరిగిన రేప్ మరువకముందే ప్రస్తుత ఘటన



**పీపుల్స్‌డైరీ-కోల్‌కతా :** కోల్‌కతాలోని లా కాలేజీలో దారుణం జరిగింది. కళాశాల ఆవరణలోనే ఓ విద్యార్థినిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వీరంతా విద్యార్థులే కాగా.. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు ప్రస్తుత విద్యార్థులతో పాటు ఓ పూర్వ విద్యార్థి కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. ఏడాది క్రితమే ఇదే కోల్‌కతాలో ఓ జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. దాన్ని ప్రజలింకా మర్చిపోకముందే మళ్లీ ఈ ఘటన జరగ్గా.. అంతా షాక్ అవుతున్నారు. గతేడాది ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై (మిగతా 2లో...)

# అధికారులు... మీరు మారరా..?







- జేబులు నింపుకోవడమే మీ లక్ష్యమా...?
- పేరంట్స్, విద్యార్థుల నష్టంతో మీకు పనిలేదా...
- కార్పొరేట్ కళాశాలలకు కొమ్ముకాస్తూనే ఉంటారా
- గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు ఎందుకు తీసుకోరు
- అకాడమీల పేరుతో జరుగుతున్న మోసంపై దృష్టిసారించరా...?
- నగరంలో 'వెలాసిటీ' లాంటి అకాడమీలు ఎన్నో....
- అనుమతులు లేకున్నా 'వెలాసిటీ' మూడు బ్రాంచీలు ప్రారంభం...
- కొనసాగుతున్న అడ్మిషన్ల పరంపర
- లక్షల రూపాయలు ఫీజులు వసూలు...
- రాజస్థాన్ కోటా పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్న 'వెలాసిటీ'

**పీపుల్స్‌డైరీ, వరంగల్ ప్రతినిధి :** వరంగల్ నగరంలో అకాడమీల పేరుతో లక్షల్లో జరుగుతున్న విద్యా వ్యాపారంపై అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కార్పొరేట్ విద్యా సంస్థలు, డబ్బులు వెదజల్లే యాజమాన్యాల పట్ల విద్యాశాఖ అధికారులు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నట్టు స్పష్టమవుతోంది. అందిన కాడికి జేబులు నింపుకుంటూ అర్హత, పర్మిషన్‌లేని విద్యాసంస్థలు, కళాశాలలు, అకాడమీలపై చర్యలు తీసుకోకుండా అధికారులు వదిలేస్తున్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక అధికారులు మారే పరిస్థితి కన్పించడం లేదని, ఎక్కడ ఒక్కచోటైనా చర్యలు తీసుకున్న దాఖలాలు

(మిగతా 2లో...)

అధికారులు ఇప్పటికైనా కదలండి....



## మరో 5 ఇంటిగ్రేటెడ్ గురుకులాలు

2లో

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఒక్కో దానికి రూ.145 కోట్లు... టెండర్ల ఆహ్వానం

# ఏడాదికి ఐదు పంటలు

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** జీవనశైలి మార్పులతో ఆరోగ్య సమస్యలు పెరుగుతుండటంతో ప్రజలు తిరిగి చిరుధాన్యాలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ డిమాండ్‌ను తీర్చడానికి ఇక్రిశాట్ సైంటిస్టులు ర్యాపిడ్ రాగి అనే విప్లవాత్మక కొత్త వంగడాన్ని అభివృద్ధి చేశారు. ఇది కేవలం 68 రోజుల్లోనే పంటనిస్తుంది. సాంప్రదాయ రాగి పంట 135 రోజులు పట్టగా.. ర్యాపిడ్ రాగి ఏడాదికి 5 పంటలు పండనుంది. రైతులకు లాభాలను పెంచడమే కాకుండా.. చిరుధాన్యాల లభ్యతను గణనీయంగా పెంచుతుందని సైంటిస్టులు తెలిపారు. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలకు చిరుధాన్యాలు ఒక పరిష్కారంగా మారాయి. (మిగతా 2లో...)



- ఇక్రిశాట్ సృష్టించిన విప్లవాత్మక కొత్తరకం రాగి వంగడం
- 'ర్యాపిడ్ రాగి'తో రైతులకు డబుల్ లాభం..
- 68 రోజుల్లోనే చేతికి రానున్న పంట
- చిరుధాన్యాలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో తీరనున్న రాగుల కొరత...

నీతిమంతులను జ్ఞాపకము చేసి కొనుట ఆశీర్వాదకర మగును సామె:10:7
ది. 20-06-2025 శుక్రవారం ప్రభువు నందు నిద్రించినారు
కళ్ళోజి సునిత (ఎస్తేరు)
ది. 28-06-2025 శనివారం ఉదయం గం॥ 10 లకు
జ్ఞాపకార్థ కూడిక
ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం, చీమలపాడు గ్రామం లో మా స్వగృహము నందు జరుపబడును కావున తెలియపర్చనైనది.

విందు : 28-06-2025 (నేడు) శనివారం మ॥ గం॥ 12-30 ని॥లకు
కుమారుడు : శ్రీకేష్
కుమార్తె : సింధు (మెర్సీ)
భర్త : కళ్ళోజి శ్రీనివాస్ (సీయోను రాజు)
సెల్ : 9959 623653
నోట్ : కార్డు అందుకోని వారు ఇదే కార్డుగా భావించి హాజరుకాగలరు..

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శనివారం, 28 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 55


# అధికారులు... మీరు మారరా....?

(మొదటి పేజీ తరువాయి)

కన్పించడం లేదని చర్చించుకుంటున్నారు. ఇక వరంగల్ నగరంలో పదుల సంఖ్యలో అకాడమీల పేరుతో లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ కళాశాలలు నిర్వహిం చడం జరుగుతోంది. నీట్, ఐఐటి, జేఈఈ, ఎంసెట్, ఇంటర్మీడియట్ అంటూ బ్యానర్లు ఏర్పాటు చేసుకుని ఏసీ క్యాంపస్ అంటూ ప్రచారాలు చేస్తూ కనీస అనుమతులు లేకుండానే నగరం లో వందల సంఖ్యలో వెలుస్తున్నా అధికారులు మాత్రం ఏమాత్రం వాటి వైపు చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.

గుర్తింపు లేకుండా అడ్మిషన్లు తీసుకోవద్దని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్మీడియట్ బోర్డ్ హెచ్చరించింది. ఇలాంటి కార్యకలపాలపై నిఘా పెట్టాలని జిల్లా అధికారులను ఆదేశించింది. అవసరమైతే పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టాలని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికా రులకు సూచించింది.

హనుమకొండ జిల్లాలో అనుమతులే లేనటువంటి 'వెలాసిటి' జూనియర్ కాలేజీ... బోర్డు ఆదేశాలను తుంగలో తొక్కి జిల్లాలో విద్యార్థులను చేర్చుకుంటోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించుకునేందుకు 'వెలసిటి' జూనియర్ కాలేజీ ప్రత్యేకంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని రంగంలోకి దింపింది. వెలసిటీ జూనియర్ కాలేజీ వేషాలపై గతంలోనే 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో ప్రత్యేక కథనం ప్రచురించడం జరిగింది. ఈ కళాశాల వ్యవహారంపై అంతపెద్ద కథనం ప్రచురితమైనా కనీసం అధికారులు ఏం జరుగుతుంతోననే విచారణ చేపట్టకపోవడం విడ్డూరంగా ఉంది. వెలసిటికి ఇంటర్ బోర్డు నుంచి ఎలాంటి అనుమతి లేదని స్పష్టంగా తెలిసినా మూడు చోట్ల వెలాసిటీ పేరుతో జూనియర్ కాలేజీ ప్రారంభించారు. ఇంత జరుగుతున్నా అధికారులు వెలసిటి జూనియర్ కాలేజీ ప్రవేశాలను అడ్డుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళ్లదుటే వెలసిటి జూనియర్ కాలేజీ బోర్డు పెట్టి విద్యార్థులను చేర్చుకుంటున్నా హనుమకొండ జిల్లా అధికారి పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇంటర్ బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా వెలసిటి జూనియర్ కాలేజీ జేఈఈ, నీట్ అకాడమీల పేరుతో హనుమకొండ నగరంలో మూడు చోట్ల కాలేజీనీ ప్రారంభించడం వల్ల విద్యార్థుల భవిష్యత్ భరోసా ఎలా అని పేరెంట్ ప్రశ్నిస్తున్నారు. వెలసిటి జూనియర్ కాలేజ్ అనుమతి లేకుండా నిర్వహించబడుతున్నా అధికారుల అండతోనే ప్రవేశాలు ప్రారంభించారని అనుమానాలకు బలం చేకూరుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెలసిటి జూనియర్ కాలేజీ జేఈఈ నీట్ అకాడమీలపై అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# ఏడాదికి ఐదు పంటలు

(మొదటి పేజీ తరువాయి)

మెరుగైన ఆరోగ్యం కోసం ప్రజలు చిరుధాన్యాలపై దృష్టి సారిస్తున్నారు. మళ్లీ పాత రోజులను గుర్తు చేస్తూ.. రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రలు, ఊదలు, సామలు, అరికెలు వంటివి తినేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో చిరుధాన్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వాటి సాగును ప్రోత్సహించడానికి పరిశోధకులు కృషి చేస్తున్నారు. ఈ ప్రయత్నాలలో భాగంగా.. ఇక్రిశాట్ సైంటిస్టులు రాగులలో 'ర్యాపిడ్ రాగి' అనే కొత్త వంగడాన్ని అభివృద్ధి చేశారు. ఇది కేవలం 68 రోజులలోనే పంట దిగుబడిని అందిస్తుంది. 'స్పీడ్ బ్రీడింగ్' విధానాన్ని ఉపయోగించి, కేవలం నాలుగేళ్లలోనే 'ర్యాపిడ్ రాగి'ని రూపొందించారు. ఇది సాంప్రదాయిక రాగి రకాల కంటే ఎన్నో రెట్లు మెరుగైనదని సైంటిస్టులు చెబుతున్నారు. సాధారణ రాగి పంట 135 రోజులు పడుతుండగా.. ర్యాపిడ్ రాగి కేవలం 68 రోజుల్లోనే చేతికి వస్తుంది. దీనివల్ల ఏడాదికి 5 పంటలు పండించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎకరానికి 7.5 నుండి 10 టన్నుల దిగుబడి వస్తుండగా.. ర్యాపిడ్ రాగితో ఏడాదికి 75 నుండి 100 టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. సాధారణ పంట కంటే ఇది పది రెట్లు ఎక్కువ. ఈ కొత్త రకం రాగి వంగడం అధిక కాంతి, ఉష్ణోగ్రత, తేమను తట్టుకోవడంతోపాటు తక్కువ నీటితో సాగవుతుంది. తక్కువ ఉష్ణోగ్రతల్లో కూడా అధిక దిగుబడినిస్తుంది. విత్తనం వేసిన తర్వాత త్వరగా మొలకెత్తటంతో పాటు మొక్క వేగంగా పెరుగుతుంది. ఇక్రిశాట్ సీనియర్ శాస్త్రవేత్త శోభన్ సజ్జా మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇతర చిరుధాన్యాలపై కూడా పరిశోధనలు చేసి, మెరుగైన రకాలను రూపొందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని చిరుధాన్యాల వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కొత్త వంగడం చిరుధాన్యాల ఉత్పత్తిలో ఒక విప్లవాత్మక మార్పును తీసుకురావడమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికి కూడా దోహదపడుతుందన్నారు. కాగా, ర్యాపిడ్ రాగి రైతులు రెండున్నర రెట్లు ఎక్కువ లాభాలు ఆర్జించడానికి సహాయపడనుంది. అంతేకాకుండా, చిరుధాన్యాల లభ్యతను గణనీయంగా పెంచుతుంది. భారతదేశంలో జొన్న, సజ్జల తర్వాత రాగి మూడవ అత్యంత ముఖ్యమైన చిరుధాన్య పంట. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఎకరాల్లో, తెలంగాణలో 13 వేల ఎకరాల్లో రాగి సాగు జరుగుతోంది. 'ర్యాపిడ్ రాగి' వంటి మెరుగైన వంగడాల వల్ల సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉంది.



# జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రవీందర్ రెడ్డి**




**వరంగల్ జూన్ 27 పీపుల్స్‌డైరీ :** డైరెక్టరేట్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, తెలంగాణ రాష్ట్రం, ఆర్డీఎస్డియు తెలంగాణ వారి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 2022-2025 విద్యా సంవత్సరాల్లో ఇంటర్ ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల,హనుమకొండ ప్రాంగణంలో అప్రెంటిషిప్ జాబ్ మేళా 2025 ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతగానో దోహదపడతాయని వృత్తివిద్య కోర్సులు పూర్తిచేసిన విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి మరియు ఉపాధి కల్పనలకు అప్రెంటిషిప్ మేళా లను సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తును నిర్మాణం చేసుకోవాలని జాబ్ మేళాలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హనుమకొండ జిల్లా ఇంటర్ విద్యాధికారి ఏ.గోపాల్, ఎం చందర్ ప్రిన్సిపాల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, వరంగల్ ప్రత్యేక ఆహ్వానితులుగా కె.మాధవరావు నోడల్ ఆఫీసర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వరంగల్, ప్రిన్సిఫాల్స్ రెబ్బ శ్రీనివాసరావు, కే.సంపత్ కుమార్,ఏ.శ్రీనివాసరెడ్డి,ఎంపీ భగవద్గీత, ఏం.శరద్రుతి, రాజిరెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్,డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, ప్రముఖ ప్రభుత్వ ప్రైవేట్ మరియు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మరో 5 ఇంటిగ్రేటెడ్ గురుకులాలు..

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఒక్కో దానికి రూ.145 కోట్లు... టెండర్లు ఆహ్వానం



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. పేదలు, మధ్యతరగతి వారికి నాణ్యైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకుని అనేక సంస్కరణలు చేపట్టింది. రాష్ట్రంలోని పేదలందరికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకుగాను తెలంగాణ వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు నిర్మించేందుకు రెడీ అయ్యింది. ఇప్పటికే కొన్ని గురుకులాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయగా.. తాజాగా రేవంత్ సర్కార్ మరో 5 గురుకులాలకు టెండర్లు ఖరారు చేసింది. ఒక్కో దానికి రూ.145 కోట్లుగా ప్రకటించింది. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నతెలంగాణ సర్కార్.. ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీనిలో భాగంగా ఇప్పటికే కొడంగల్, హుజూర్‌నగర్, మధిర నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు టెంగర్లు ఖరారు చేయగా.. తాజాగా మరో ఐదు కొత్త ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణానికి టెండర్లు ఖరారు చేసింది. కోల్లాపూర్, వరంగల్ తూర్పు, హుస్నాబాద్, షాద్‌నగర్, ఆందోల్ నియోజకవర్గాల్లో.. ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన గురుకులాలకు కమిషనర్ ఆఫ్ టెండర్స్ (సీవోటీ) టెండర్లను ఖరారు చేసింది. మొత్తం 11 నియోజకవర్గాల్లో నిర్మించ తలపెట్టిన గురుకులాల నిర్మాణానికి సంబంధించిన టెండర్ వివరాలను స్టేట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఈడబ్ల్యూఐడీసీ) సీవోటీకి సమర్పించింది. వీటిల్లో వీటిలో 5 టెండర్లు ఆమోదం పొందగా.. మరో 6 నియోజకవర్గాల టెండర్లను వచ్చే వారం ఖరారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కో గురుకుల భవనం నిర్మాణ వ్యయాన్ని రూ. 145 కోట్లుగా టీజీఈడబ్ల్యూఐడీసీ నిర్ణయించింది. గురుకుల భవన నిర్మాణ పనులను ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని టెండర్ అగ్రిమెంట్‌లో స్పష్టం చేసింది. త్వరలోనే ఈ టెండర్లు దక్కించుకున్న కంపెనీలతో కార్పొరేషన్ అగ్రిమెంట్లు కుదుర్చుకోనుంది. టెండర్లు దక్కించుకున్న కంపెనీలు త్వరలోనే వాటికి కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకుని.. నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం నిర్మించ తలబెట్టిన ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులంలో 2,560 మంది విద్యార్థులు ఉండనున్నారు. వీరిలో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులు ఉండనున్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన స్కూల్స్ ఉండనున్నాయి. ఒక్కో స్కూల్‌కి వేర్వేరు బ్లాక్.. అలానే ప్రతి స్కూల్‌కి 30 మంది చొప్పున.. మొత్తం నాలుగు స్కూల్స్‌కి కలిపి 120 మంది టీచర్లు పనిచేస్తారు. నాలుగు స్కూల్స్‌కి కలిపి ఒకే లైబ్రరీ ఉండనుండగా.. దీనిలో 5 వేల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. అలానే కంప్యూటర్ ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేస్తారు. ప్రతి తరగతిలో డిజిటల్ బోర్డులు ఉండనున్నాయి. ఒకేసారి 900 మంది భోజనం చేసేలా డైనింగ్ హాలు నిర్మించనున్నారు

# బోగతకు బయలుదేరిన ఆర్టీసీ ప్యాకేజీ బస్సులు

» టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలి » డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్



**మట్టెవాడ, జూన్ 27 (పీపుల్స్ డైరీ):** ఆర్టీసీ టూర్ ప్యాకేజీలో భాగంగా బోగత జలపాతానికి రెండు బస్సులు బయలుదేరాయి. శుక్రవారం ఉదయం 5గంటలకు హనుమకొండ బస్టాండ్ లో డిప్యూటీ ఆర్ఎం కె.భానుకిరణ్ కొబ్బరికాయ కొట్టి యాత్ర బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రత్యేక యాత్ర ప్రదేశాలను చూడాలనుకునే వారికి ఆర్టీసీ టూర్ ప్యాకేజీని ప్రకటించినట్లు తెలిపారు. నాగార్జునసాగర్, బోగత జలపాతం, శ్రీశైలం, పాండవుల గుట్టలు, కాళేశ్వరం దేవాలయం, కాళేశ్వరం ప్రాజెక్టు, వేములవాడ, కొండగట్టు, కాణిపాకం, అరుణాచలం, జోగులాంబ ప్రదేశాలకు ఈ టూర్ ప్యాకేజీ ఉంటుందన్నారు. ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రాంతాలే కాకుండా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యాసంస్థల వారు విహారయాత్రలకు పోవాలనుకుంటే 30 మంది ఉంటే ఆ ప్రాంతాలకు బస్సులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 8977781103, 9493882464, 9573090136 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# కోల్‌కతాలో మరో ఘోరం..

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన హత్యాచార ఘటనను ప్రజలింకా మర్చిపోక ముందే మళ్లీ అలాంటి ఘటనే సంభవించింది. ముఖ్యంగా లా కాలేజీలోనే ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. దారుణానికి ఒడిగట్టిన ముగ్గురు నిందితులను కూడా పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బాధితురాలు కస్బాలోని లా కాలేజీలో చదువుతోంది. అయితే జూన్ 25 రాత్రి 7.30 గంటలకు ఆమె కళాశాల ప్రాంగణంలో ఉండగా.. నిందితులు వచ్చి ఆమెను బలవంతంగా సెక్యూరిటీ గదిలోకి తీసుకెళ్లారు. ఆపై ఒకరి తర్వాత ఒకరు రాక్షస క్రీడ జరిపారు. ఆపై ఆమెను అక్కడే వదిలేసి.. వారంతా పారిపోయారు. 10.50 గంటలకు మెల్కువ వచ్చిన విద్యార్థిని అక్కడి నుంచి తప్పించుకుంది. నేరుగా ఆరోజు హాస్టల్‌కు చేరుకుంది. మరుసటి రోజే ధైర్యం తెచ్చుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈక్రమంలోనే బాధితురాలిని కోల్‌కతా మెడికల్ కాలేజీకి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. ఆపై అనేక మంది సాక్షులను విచారించి వారి వాంగ్మూలాలను కూడా నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని సురక్షితంగా ఉంచి.. ఫోరెన్సిక్ పరీక్ష కోసం భద్రపరిచారు. అయితే విద్యార్థిని ఫిర్యాదు చేసిన రోజే పోలీసులు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. ముఖ్యంగా 26వ తేదీ రోజు తల్బాగన్ క్రాసింగ్ వద్ద సిద్దార్థ్ శంకర్ శిశు రాయ్ ఉద్యాన్ సమీపంలో 7.20 నుంచి 7.35 గంటల మధ్య మనోజిత్ మిశ్రా, జైబ్ అహ్మద్‌లను పట్టుకున్నారు. వారి ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ మరుసటి రోజు ఉదయమే ప్రమిత్ ముఖర్జీని ఆయన ఇంటికి వెళ్లి మరీ అరెస్ట్ చేశారు. అయితే నిందితులు 31 ఏళ్ల మనోజిత్ మిశ్రా (పూర్వ విద్యార్థి), 19 ఏళ్ల జైబ్ అహ్మద్, 20 ఏళ్ల ప్రమిత్ ముఖర్జీ (ప్రస్తుత విద్యార్థులు)లుగా గుర్తించారు. అలాగే నిందితులు ముగ్గురినీ అలీపూర్ కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం వారిని పోలీసు కస్టడీకి పంపింది. పోలీసులు సంఘటనా స్థలాన్ని సీల్ చేసి ఫోరెన్సిక్ ఆధారాలను సేకరిస్తున్నారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర దుమారం రేపింది.

బీజేపీ నాయకులు రాష్ట్రంలో మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో జరిగిన ఇలాంటి



సంఘటనలను గుర్తుచేస్తూ.. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకులు కూడా దీనిపై స్పందించారు. ఇది దురదృష్టకరమైన సంఘటన అని, నిష్పక్షపాత విచారణకు సహకరిస్తామని తెలిపారు. ఈ ఘటన కోల్‌కతాలో మహిళలు, విద్యార్థినుల భద్రతపై మరోసారి తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. పోలీసులు ఈ కేసును త్వరగా పూర్తి చేసి బాధ్యులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# 27వ డివిజన్‌లో పారిశుద్ధ్య పరిశుభ్రత కార్యక్రమం




**మట్టెవాడ, జూన్ 27 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల పారిశుద్ధ్య పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 27వ డివిజన్లోని లింగాల వెంకట రామయ్య నగర్ (ఎల్.వీఆర్) కొండా పటేల్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా విభాగం, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, మెప్మా సభ్యులు సంయుక్తంగా 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అనిల్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. వర్షం నీరు నిల్వ ఉండే నీటి సంపులు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, టైర్లు, ఇంకుడు గుంతలు తరచుగా శుభ్రం చేసుకోవడం ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడకుండా ఆయురారోగ్యాలతో పేద ప్రజలు ఉంటారని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, జవాన్లు కుమార్, శ్రీకాంత్, విజయ్, మలేరియా డిపార్ట్మెంట్ మధుకర్, ఆంజనేయులు, నరేష్, గణేష్, సిబ్బంది, ఆశా వర్కర్లు మమత, కమల, శైలజ, మెప్మా సీఈఓ రాజకుమార్, ధనలక్ష్మి, అరుణ, వాణి, సుజాత, శ్రీదేవి, స్థానిక నాయకులు చెలుకల రాజు, చిందం సారయ్య, ఆలకుంట్ల గణేష్ రాజ్, చెమ్మల సాగర్, రాజకుమార్, మహిళా నాయకులు ఏనుగు శైలజ, లక్ష్మి, స్వరూప, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిరుపయోగం...



## పట్టించుకోని అధికారులు



**ఏటూరు నాగారం జూన్ 27 (పీపుల్స్ డైరీ)** కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నిరుపయోగంగా మారింది. నిరుపయోగ కరంగా ప్రారంభంగాని రోహీర్ అంగన్వాడి భవనంతో పిల్లలు టీచర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని రొయ్యూరు గ్రామ మాజీ సర్పంచ్ హయాంలో, కాంట్రాక్టర్ ఇష్టరాజ్యం తో నాసిరకమైన పనులతో అంగన్వాడి భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులలో నాణ్యత లోపం కారణంగాపగుళ్ళు తేలాయి. బిల్డింగ్, ఫ్లోరింగ్ వల్ల అంగన్వాడీ టీచర్స్, పిల్లలు ఇబ్బందులకు గురవుతూ, నెల నెల రెంట్ లు చెల్లించ లేక నెలకు రెండు, మూడు కిరాయి భవనాలు మారుచున్న పరిస్థితి. అంతేకాకుండా పశువులకు నిద్రహారాలుగా అంగన్వాడీ భవనం మారింది. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడమే గ్రామస్తులు వాపోతున్నారు. పగుళ్లతో నూతన అంగన్వాడీ భవనం లోకి రావడానికి భయపడుతున్నారు. టీచర్స్, పిల్లలు, తల్లింద్రులు ఎస్సి సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి పిల్లలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోగొట్టుకున్న చరవాణి అప్పగింత



**చిట్యాల, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఉమ్మన బోయిన తిరుపతి గత ఆరు నెలల క్రితం తన ఒప్పో మొబైల్ ని పోగొట్టుకుని చిట్యాల పిఎస్ లో దరఖాస్తు ఇవ్వగా అట్టి మొబైల్ ను శుక్రవారం సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడికి ఎస్సై జి శ్రవణ్ కుమార్ అప్పగించారు. కార్యక్రమంలో ఉమెన్ కానిస్టేబుల్ కోమల పాల్గొన్నారు.

# 2వ రోజు భగమాలినీ మాత అలంకారంలో భద్రకాళీ





**మట్టెవాడ, జూన్ 27 (పీపుల్స్ డైరీ):** వరంగల్ మహా నగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహెూత్సవములు శుక్రవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట దీక్షా హెూమం జరిపి చతుస్థానార్చన పూర్తిచేసిన అనంతరం తిథిమండల దేవతాయజనంలో భాగంగా అమ్మవారి షడ్బేరాలలో జ్ఞానశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి కపాలినీ మాతగాను క్రియాశక్తిని షోడశీ క్రమాన్ని అనుసరించి భగమాలినీ మాతగాను అలంకరించి పూజారాధనలు జరిపారు. కపాలినీ మాత సృష్టిని అసురీ శక్తుల విధ్వంసం నుండి కాపాడుతుంది. పైశాచిక శక్తులను సంహరించి అసురీ శక్తులపై దైవీ శక్తుల విజయ సంకేతంగా రాక్షసుల కపాలాలను మాలగా ధరిస్తుంది. భగమాలిని మాతను బ్రాహ్మీ శక్తి అని కూడా అంటారు. ఈ భగమాలినీ మాతను ఉపాసించడం వల్ల సత్సంతాన సౌభాగ్యాలు కలుగుతాయి. అంతేగాక విదియ తిథికి ఆది దేవతయైన బ్రహ్మ ఉపాసన కూడా జరపబడింది. బ్రహ్మ యజనం కూడా జరిగింది. ఈరోజు శుక్రవారం కూడా కావడంతో భక్తులు వేలాదిగా అమ్మవారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఉదయం, సాయంత్రం పూజానంతరం ప్రసాద వితరణ జరిపారు. శుక్రవారం ఆలయాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి ఆలయ చైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు టి.వీరన్న, జీ.శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓ.పూర్ణచందర్, టీ.క్రాంతి, బి.సతీష్, ఎం.మయూరి రామేశ్వర్రావు, జి.స్రవంతి, ఎన్.సుగుణ, పి.ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, ఈఓ శేషభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానంతరం ఎమ్మెల్యేకి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదాలు అందచేశారు.

# విద్యుత్ ఘాతంతో కాడెద్దు మృతి

**కేసముద్రం, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** విద్యుదా ఘాతంలో ఎద్దు మృతి చెందిన సంఘటన కేసముద్రం మం డలం మర్రితండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. మర్రితండ గ్రామానికి చెందిన బాధిత రైతు భూక్యా లక్ష్మణ్ రోజు మాదిరిగానే ఎద్దును మేతకు గ్రామ శివారు తీసుకెళ్లారు విద్యుత్ స్తంభం పక్కకు వెళ్లడంతో ఎర్త్ వైర్ కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఎద్దు మృతి చెందినట్లుగా బాధ్యత రైతు కన్నీరు మున్నీరయ్యాడు. విద్యుత్ శాఖ, పశు సంరక్షణ శాఖ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు భూక్యా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కాడెద్దు సుమారు 65 వేల విలువ ఉంటుందని స్థానిక రైతులు అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ రవీందర్, లైన్మెన్ వాంకుడోత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# అవయవ దానానికి అంగీకార పత్రం..



**మట్టెవాడ, జూన్ 27 (పీపుల్స్ డైరీ):** వరంగల్ రామన్నపేటలోని కుంటి భద్రయ్య దేవస్థానం పక్కన గల ఓఎస్ నగర్ లో నివాసం ఉంటున్న కొడకండ్ల యశ్వంత్ (28) తల్లి వనజ తన ఇష్టానుసారంగా తన కన్న కొడుకు అంగవిగులుడు అయినా కూడా తన సమ్మతితో తన కుమారుడు మరణానంతరం శరీరాన్ని మెడికల్ కళాశాలకు ఇవ్వడానికి అంగీకరించినట్లు తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం ప్రతినిధులు తెలిపారు. తల్లి వనజ మేము శరీర దానం చేసిన ఒక కార్యక్రమాన్ని చూసి స్పందిస్తూ దీనిని సమ్మతించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలంగాణ దాతల సంఘం కార్యదర్శి ఆడెపు రాజేంద్రప్రసాద్ వారి కుటుంబ సభ్యులను అభినందించారు. అవయవ దానానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మరియ, మిట్టపల్లి సమ్మయ్య, అడవాల సురేష్, శివ, స్థానికులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

**చిట్యాల, జూన్ 27(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని సాదుల భద్రయ్య రమ దంపతుల ప్రథమ పుత్రిక నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య టౌన్ ప్రెసిడెంట్ బుర లక్ష్మణ్ గౌడ్ బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ శుక్రవారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాదుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన రైతులకు విత్తనాల అందించడం అభినందనీయం

- పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్క
- కాంగ్రెస్ పేదల పార్టీ : ఎంపీ బలరాం నాయక్





**మంగపేట, జూన్ 27 (పీపుల్స్‌డైరీ) :** మండలంలోని అక్కినపల్లి మల్లారంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ సహకారంతో గిరిజన రైతులకు వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంను ఫౌండేషన్ చైర్మన్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిపులుసు నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పార్లమెంట్ మెంబర్ పోరిక బలరాంనాయక్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా సభాధ్యక్షులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు హెల్త్ సబ్ సెంటర్,పశువుల దావకాన, అంతర్గత రోడ్లు,సైడ్ డ్రయిన్లు ,ప్రధాన రహదారి నిర్మాణం చేయాలని ఆయన మంత్రి ని గ్రామ ప్రజల తరఫున కోరారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అక్కినేపల్లి మల్లారం అంటే ప్రత్యేక అభిమానం అని అగ్రి ఫౌండేషన్ సహకారంతో నాస్ రెడ్డి సాంబశివరెడ్డి గారి ఆధ్వర్యంలో గిరిజన పేద రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేయడం వారి సేవా దృక్పథాన్ని అభినందించారు. గతంలో ఈ ప్రాంతం వరద ముంపుకు గురైనప్పుడు ఈ ప్రాంత ప్రజలను బయటకు తరలించి వారికి నిత్యవసరాలను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. తన కుమారుని జ్ఞాపకార్థం 20 లక్షల రూపాయల తో స్మశాన వాటిక నిర్మాణానికి సహకరించిన వినయ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు అన్నిటిని త్వరితగతిన పరిష్కరిస్తానని స్థానికులు కోరుతున్నందున బస్సు సర్వీసును కూడా ఏర్పాటు చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ వేదిక వద్దకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఆనందంగా ఉందని పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎప్పటికీ పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీనే నన్నారు. వికాస్ అగ్రి ఫౌండేషన్ విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం ఆనందదాయకమన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ రైతులకు అవసరమైనటువంటి నాణ్యమైన విత్తనాలను వికాసగ్రీ ఫౌండేషన్ ద్వారా అందించడం మంచి కార్యక్రమం అని సేవా దృక్పథం కలిగి ఉండటం సంతోషకరమన్నారు ఇందిరమ్మ ఇల్లులు రాణి అర్హులైన వారు మరల దరఖాస్తు చేసుకుంటే రెండో విడతలో మంజూరు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిళా జయరాం రెడ్డి,కటుకూరి శేషయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,యానయ్య భగవాన్ రెడ్డి, పూజారి సురేంద్రబాబు, మల్లూరు టెంపుల్ చైర్మన్ సురేష్,డైరెక్టర్ నాసిరెడ్డి నాగిరెడ్డి,చందర్లపాటి శ్రీనివాస్, గంట రామారావు,కోడం బాలకృష్ణ, షేక్ మైనుద్దీన్, లక్కీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు





**ఖమ్మం, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం,10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం, ఉద్యమకారులకు పెన్షన్, హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మంలోని స్థానిక మయూరి సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. సోనియా గాంధీ ఇచ్చిన 6వ గ్యారెంటీ ని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా.కే.వి.కృష్ణారావు, జిల్లా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా.కే.వి. కృష్ణారావు, జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య, అర్వపల్లి విద్యాసాగర్, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, జడల వెంకటేశ్వర్లు, గుంతేటి వీరభద్రం, నెల్లూరి అచ్యుతరావు, బచ్చల పద్మాచారి, పాలకుర్తి కృష్ణ,. ఎల్హెచ్పిఎస్ చౌహాన్, సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు, మేకల శ్రీనివాస్, దేవిరెడ్డి విజయ్, గాదె లక్ష్మీనారా యణ, ఎస్కే సైదా, సిహెచ్ సీతామహాలక్ష్మి, ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి, తీగల సతీష్, పునుకుల కోటేశ్, బత్తిని మధు గౌడ్, బురాన్, అసిఫ్, అహ్మద్, కోడిరెక్క ఉమా శంకర్, నెమలికొండ వంశీ, చావ రమేష్, వాసీం ఖాన్, ఈదుల రాజేష్, బెల్లంకొండ చైతన్య, బాణోత్ రమేష్, దరిపల్లి వీరబాబు, బాలకృష్ణ, కొమ్ము కృష్ణ, కొరివి ధనలక్ష్మి, గ్లోరి, పోతురాజు, రమాదేవి, కుమారి, ఎస్.కె.నాగుల్ మీరా, రెడ్డి, అశోక్ సింగ్, గాజుల రవి, చల్లపల్లి అజయ్, అలవాల నాగేశ్వరరావు, మహంకాళి, ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెను
# జయప్రదం చేయండి
### పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి : సిఐటియు

**కరకగూడెం, జూన్ 26 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కొమరం కాంతారావు పిలుపునిచ్చారు మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పాకులాడుతూాందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలతో కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు కావట్లేదని ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 12 గంటల నుంచి 18 గంటల పని చేయాలని కార్మికుల శ్రమను దోచుకునే విధంగా చట్టాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు గ్రామ పంచాయితీల కార్మికులకు పెండింగ్ లేకుండా నెలవారి వేతనాలను అందించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని చెప్పి ఇప్పటికే రెండు నెలల వేతనం పెండింగ్లో ఉందని గ్రామపంచాయతీలో తగినంత సిబ్బంది లేక పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండేలా తయారవుతుందని వర్షాకాలం సమీపిస్తున్న వేళ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని , గ్రీన్ అంబాసిడర్ లాగా పనిచేసిన వారికి పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం సమ్మెకు సంబంధించిన నోటీసు సమస్యలతో వినతి పత్రం మండల పంచాయితీ అధికారి మారుతికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుమ్మడవెల్లి కృష్ణ ,ఉప్పలి సాంబశివరావు, ధనంజయ్, రమేష్, సాంబశివరావు, ప్రశాంత్ ,శ్రీను, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ లకు పెద్దమ్మ 'గుడి'.. హాస్టల్‌తో కూడిన 'బడి' ఎంతో అవసరం

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**





**నల్లబెల్లి జూన్ 27 పీపుల్స్‌డైరీ :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అధ్యక్షులు గూబ రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ ల అద్వర్యంలో నల్లబెల్లి మండలం దస్తగిరి పల్లె, కొండాపూర్ లో ముదిరాజ్ ల ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ లు ముఖ్య అతిథిలుగా హాజరై పెద్దమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ లు అభివృద్ధి చెందాలంటే హాస్టల్ వసతులతో కూడిన బడి అవసరం అని, జాతి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కోవడం కోసం గుడి అవసరం అని అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో ముదిరాజ్ లని ఐక్యం చేయడంలో మెపా ఎల్లవేళల ముందుంటుందని అందుకు ప్రతి ముదిరాజ్ యువత మెపా లో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మండల అధ్యక్షులు గూబ రాజు ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ.. నల్లబెల్లి మండలంలో ప్రతి గ్రామంలో మెపా కమిటీ లు వేసి అందరిని ఐక్యం చేస్తాము అని అన్నారు.ఈ సందర్భంగా దస్తగిరి పల్లె,కొండాపూర్ ముదిరాజ్ పెద్దలను, యువకులను కొనియాడారు.ఈ కార్యక్రమంలో దస్తగిరి పల్లె ముదిరాజ్ కుల పెద్ద మనిషి జక్కుల నరసింహ రాములు,సొసైటీ అధ్యక్షులు పెండ్యాల రాజు,కొండాపూర్ కుల పెద్దమనిషి అబ్బరబోయిన ప్రభాకర్,చెక్క బిక్షపతి, ఎళ్ళస్వామి,లక్క సాంబయ్య, పల్లె,చిన్న సుధాకర్ ( మాజీ సర్పంచ్),పెండ్యాల పెద్ద శ్రీనివాస్,పెండ్యాల రమేష్, శంకర్, చిన్న శ్రీనివాస్, గంగరబోయిన శ్రీధర్, అరుణ్,సార సాంబయ్య, పెండ్యాల రాకేష్, ముదిరబోయినా రమేష్,పొడ ల దేవేందర్, కొక్కు అశోక్, గూబ రాజశేఖర్, సంతోష్, రాములు,సదానందం,సురేష్,సుధాకర్,వీరస్వామి, నక్క లక్ష్మి నారాయణ, నవీన్,ఉడుత శ్రీకాంత్, పులుగుజ్జుల వీరస్వామి, మాచర్ల నరేష్,శంకర్, శ్రీనివాస్,ఎల్లయ్య ముదిరాజ్,కొండ సమ్మయ్య ,రాజు,రమేష్ ముదిరాజ్ ,కొలువుల సదయ్య ,కృష్ణ ముదిరాజ్ లతో పాటు కుల బంధువులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ ను తహసీల్దార్‌కు అప్పగించిన గ్రామస్తులు



**మొగుళ్ళపల్లి, జూన్ 26 (పీపుల్స్ డైరీ)** మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా రేయింబవళ్లు ఇష్టారాజ్యంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని. గ్రామస్తులు ఇసుక ట్రాక్టర్ను పట్టుకొని తాహసిల్దార్ కు అప్పగించిన ఘటన మొగుళ్లపల్లి మండలం బంగ్లాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం మేరకు. బంగ్లాపల్లె గ్రామ శివారులోని పెద్దవాగు నుండి ఇసుకను తరలించేందుకు రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా. మొట్లపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని యారా రవికుమార్ తన ట్రాక్టర్ డ్రైవర్ ద్వారా ఇసుకను బంగ్లా పల్లె గ్రామం నుండి యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండడంతో. శుక్రవారం సాయంత్రం గ్రామస్తులు తిరగబడి ట్రాక్టర్ ను గ్రామస్తులు పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పజెప్పినట్లుగా స్థానికుల సమాచారం. పూర్తి వివరాలు మొగుళ్ళపల్లి తాహసిల్దార్ తెలియజేయాల్సి ఉంది.

# మమతకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

### అంతక్రియలకు 5వేలు సాయం అందించిన మాజీ సర్పంచ్

కారేపల్లి, జూన్ 27 (పీపుల్స్ డైరీ) : సింగరేణి మండల పరిధిలోని అప్పయిగూడెం పంచాయితీకి కాంగ్రెస్ నాయకులు పులసం భద్రయ్య సతీమణి పులసం మమత(42) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ, నాయకులు అజ్మీర వీరన్న, సొసైటీ డైరెక్టర్ బాణోత్ హిరాలాల్ లు మమత పార్ధివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ అంతక్రియలకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర బిచ్చ, మాజీ ఎంపీటీసీ వాంకుడొత్ సుక్య, భూక్యా రాంకి, నందియా నాయక్, దరావత్ దేవీలాల్, గుగులోత్ మోహన్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, కృష్ణ, నాగేంద్రబాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ మృతికి 'టిడబ్ల్యూజెఎఫ్' సంతాపం

**హన్మకొండ,జూన్27(పీపుల్స్‌డైరీ) :** హన్స్ ఇండియా పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్‌గా ఆడెపు మహేందర్ సుపరిచితుడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్)బొక్క దయాసాగర్ రాష్ట్ర కార్యదర్శి బొక్కదయాసాగర్ తోపాటు హనుమ కొండ జిల్లా అధ్యక్షులుటీవీ రాజు,ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.గతకొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం.ఆడెపుమహేందర్ హన్స్ ఇండియా దినపత్రికలో గత పదిహేను సంవత్సరాలుగా ఉమ్మడివరంగల్ బ్యూరోచీఫ్‌గా కొనసాగుతు జర్నలిస్టు సమూహతో పాటు ఈ ప్రాంతంలోని అన్నివర్గాల ప్రజలకు సుపరిచితుడిగాఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్‌జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్‌గా పనిచేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సంతాపం

**హన్మకొండ,జూన్27(పీపుల్స్‌డైరీ) :** హన్స్ ఇండియా ఇంగ్లీష్ పత్రిక వరంగల్ బ్యూరోచీఫ్ ఆడెపుమహేందర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ రాత్రి గుండె పోటుతో మృతిచెందటం బాధాకరం మొన్నటికి మొన్న ఈనాడు వరంగల్ బ్యూరో చీఫ్ దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం తోటి జర్నలిస్టులను శోకసంద్రంలో ముంచిందని ఆడెపుమహేందర్ మృతికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ)ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నదని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు,కంకానాల సంతోష్ ,పి. వేణుమాధవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ బ్యూరోచీఫ్‌గా కొనసాగుతు తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్‌గా పనిచేశారు. ఆయన మృతికి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సంతాపం ప్రకటిస్తున్నది. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నారని వారు తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట,జూన్ 27(పీపుల్స్ డైరీ) :** నియోజకవర్గంలోని ఖానాపురం మండలం అశోకనగర్ గ్రామం లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మించనున్న స్థలాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో పేద విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి అన్ని సౌకర్యాలతో 30 ఎకరాలలో విశాలవంతమైన అదునాతణమైన భవనాలు నిర్మించ నున్నట్టు తెలిపారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అధికారులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మినీ స్టేడియం ఏర్పాటు కోసం చర్చ

**హుజూరాబాద్ జూన్ 27(పీపుల్స్ డైరీ) :** పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌తో సమావేశమై చర్చించారు.ఇటీవల కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండిసంజయ్ కుమార్‌కు బీజేపీ శ్రేణులతో కలిసి వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. కేంద్ర నిధులతో హుజూరాబాద్‌లో మినీస్టేడియం నిర్మాణం కోసం కమిషనర్‌తో చర్చించిన గంగాడికృష్ణారెడ్డి, అవసరమైన ప్రతిపాదనలు, పరిపాలన అనుమతులపై స్పష్టత కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్టేడియం ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు జిల్లా అధికారులకు, ప్రభుత్వానికి పంపినట్లు ఆయనకు తెలిపారు. ప్రాంతంలోని పలువురు ప్రతిభావంతులైన క్రీడాకారులకు సరైనమైదానం లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.బండిసంజయ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలు స్టేడియం ఏర్పాటు హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.హుజూరాబాద్‌లో మినీస్టేడియానికి అనువైనభూములు ఉన్నాయని, కేంద్ర నిధులతో త్వరితగతిన అభివృద్ధి చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నేతలు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, యాంసాని శశిధర్, యాళ్ళ సంజీవరెడ్డి, అంకతి వాసు,బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ పాల్గొన్నారు.



## బీసీ సేనలో అందరూ ఉన్నత పదవులు పొందాలి

**జిల్లా ఉపాధ్యక్షులుగా మేకల వెంకటేష్ నియామకం.**
**హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, జిల్లాఅధ్యక్షులుశ్రీనివాసయాదవ్, ప్రధానకార్యదర్శి సుధాకర్**



**రంగారెడ్డి,జూన్27(పీపుల్స్‌డైరీ):** బీసీసేనలో అందరూ ఉన్నత పదవులు పొంది, రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ...రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బీసీసేన షాద్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తిచంద్రశేఖర్ అప్ప ఆధ్వర్యం లో జిల్లా ఉపాధ్యక్షులను,ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులుగా శబాద్‌రవియాదవ్, నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్‌గా సూరమోని బాలు ముదిరాజ్ లను నియమిస్తూ,జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్,అసెంబ్లీ అధ్యక్షులు కత్తిచంద్రశేఖర్‌లతో కలసి నియామక పత్రాలు అందజేసి, సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ... ఐకమత్యంతోనే అధికారం దక్కు తుందని, తద్వారా బీసీలు అభివృద్ధి అవుతుందని అన్నారు.బీసీ సేనలో పని చేసే ప్రతీ ఒక్కరికి ఉన్నత పదవులలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు పాలాది శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి భూషం నరేష్,టౌన్ అధ్యక్షులు తంగెడు పల్లి శంకర్,కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్,కోశాధికారి చందులాల్,టౌన్ ,ప్రచార కార్యదర్శి రెడ్డి శ్రీను, అసెంబ్లీ మహిళా అధ్యక్షులు బాస వరలక్ష్మి, జిల్లేడు చౌదరి గూడ మండలం మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి సౌజన్య,ప్రచార కార్యదర్శి,అసెంబ్లీ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్ నగర్ మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ,ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,అసెంబ్లీ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, ప్రచార కార్యదర్శి చెరుకు మమత,సహాయ కార్యదర్శి ఏలురి వసంత,తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ దేశాలకే ఆదర్శం భారత దేశం-పార్లమెంట్ సభ్యులు



**బాల్కొండ,జూన్27(పీపుల్స్ డైరీ) :** ప్రపంచ దేశాలకే ఆదర్శం భారత దేశం ఉందని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ 11సంవత్సరాల సుపరిపాలన వికసిత్ భారత్ సంకల్ప సభలు దేశ వ్యాప్తంగా నిర్వహింస్తున్నామని అన్నారు.ఈ రోజు బాల్కొండ లోని'వి' కన్వెన్షన్ ఫంక్షన్ హల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, బాల్కొండ అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ....ప్రజా సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని వివరించారు. ఈనెల 29న నిజామాబాదులో కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షాకార్యక్రమం నిర్వహిస్తున్నామని బాల్కొండ మండల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొనాలనివిజ్ఞప్తి చేశారు.బాల్కొండలో బి.ఆర్.ఎస్‌బిచాన ఖాళీమోడీ 11సంవత్సరాల సుపరిపాలన వికసిత్ భారత్‌నరేంద్రమోడీపాలన పట్లఆకర్షతులైబాల్కొండ నియోజక వర్గంలోని బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకులు ముస్కుభూమేష్,మాజీ యం.పి.పి. లావణ్య లింగాగౌడు,బి.ఆర్.ఎస్‌కార్యకర్తలు నిజామా బాదు పార్లమెంట్ సభ్యుల సమక్షంలో బిజెపిలో చేరిపోయారు.కార్యక్రమాన్ని బాల్కొండ బి.జే.పిమండల అధ్యక్షులు అంబటినవీన్‌పార్టీకార్యకర్తలు నిర్వహించారు.

## స్కూల్ దగ్గర చిన్నపిల్లను లాక్కెళ్లే ప్రయత్నం

**దేహశుద్ధి చేసి,పోలీసులకు అప్పగించిన కాలనీవాసులు**
**బీహార్ వాసిగా గుర్తింపు**



**రంగారెడ్డి, జూన్ 27(పీపుల్స్ డైరీ) :** షాద్‌నగర్ పట్టణ పరిధిలోనిఆనంద్ కాలనీలోని గెలాక్సీ స్కూల్ సమీపంలో ఈసంఘటన జరిగింది.స్కూల్ ముగిసిన తర్వాత ఒక చిన్నారిని బీహార్ నుండి వచ్చిన ఒకవ్యక్తి కిడ్నాప్‌చేయడానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో బాలుడి తల్లిదండ్రులు ఈ ప్రయత్నాన్ని గమనించి, ఆ వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. వెంటనే 100 కి కాల్ చేసి, స్థానిక పోలీసులకు అతన్ని అప్పగించారు.పోలీసులు సంఘటన గురించి విచారణ చేస్తున్నారు.అనుమానితుడిని కఠినంగా అడుగుతున్నారు.అతను ఒంటరిగా పనిచేశాడో లేదాఇతరుల సహాయం ఉందో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.కాలనీవాసులుఈ సంఘటన పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లల భద్రతకు భంగం కలిగించే వారిని సహించనని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అనుమాని తుడిని పోలీసులు కస్టడీలో ఉంచారు. మరిన్నివివరాలు విచారణ ద్వారా బయట పడతాయని అంటున్నారు.

## చెత్తను రీసైకిల్ చేసి వస్తువులను తయారు చేయడం భేష్

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**



**జూన్ 27 పీపుల్స్ డైరీ(జమ్మికుంట) :** చెత్త చెత్త కాదు, చెత్తను రెడ్యూస్ చేయండి అంటూ మున్సిపల్ వాహనాలలో ప్రజలకు తెలిసేలా చెప్పడంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆది గమనించి చెత్తనుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ చెత్తను ప్రజలు ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, కానీ నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా వాడుకోవచ్చో చేసి చూపించారన్నారు. మార్పు మన నుండి మొదలు కావాలని, ఆ మార్పు అభివృద్ధి ముందుడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సుమారు 45 మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తయారు చేయగా మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులలో ముగ్గురికి బ్యాగులు బహూకరించగా, మిగిలిన వారికిపెన్నులను బహుకరించారు. ఈ మార్పు మనందరిలో రావాలని,చెత్తను రెడ్యూస్ , రియూజ్ , రీసైకిల్, చేయవచ్చునిఆయన సందర్భంగా తెలిపారు. పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటికి వచ్చే వాహనాలకు అందించాలని తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రంచేసి అక్కడ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్‌గా ఏర్పాటు చేసి ముగ్గులు వేసి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్ , శ్రీనివాస్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముదిరాజ్‌కు మెడి స్టార్ హాస్పిటల్ యాజమాన్యం ఘన సన్మానం




**పటాన్‌చెరువు,జూన్ 27(పీపుల్స్ డైరీ) :** పటాన్ చేరు పట్టణానికి చెందిన బాలమురళీకృష్ణ(చిన్న ముదిరాజ్) పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన సందర్భంగా పటాన్ చేరు మెడి స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు లత, వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిక, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ రవితేజ తో పాటు హాస్పిటల్ సిబ్బంది పెద్ద పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి


**-విద్యా వ్యాపారం చేస్తు తల్లి దండ్రులను ఇబ్బందులు పెడితే ఊరుకోం..**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**





**హుజురాబాద్ జూన్27(పీపుల్స్ డైరీ) :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వం 12ఎస్సీ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మానుకోవాలన్నారు. హుజురాబాద్‌లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠశాలల వ్యాపార కేంద్రాలుగా మారాయని తమ వద్దనే పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ టై బెల్ట్ ఇతర వస్తువులు కొనాలని విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిళ్లకు గురిచేస్తున్నాయని విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాహుల్, గణేష్, పృథ్వీ, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆషాఢమాసం ప్రారంభం, ఆషాఢమాసం విశిష్టత



**అక్కన్నపేట,జూన్27 (పీపుల్స్ డైరీ):** ఆషాఢమాసాన్ని శూన్యమాసం అన్నారు.అందువల్ల వివాహాది శుభకార్యాలు చేయరు.కానీ ఈ మాసంలో అనేక పర్వదినాలు ఉన్నాయి, ఆషాఢ శుద్ధ ఏకాదశి విష్ణు ఆరాధనకు అత్యంత ముఖ్యమైన తిథి, దీనికి తొలి ఏకాదశి అని పేరు. ఇక్కడి నుంచి ఇక ప్రతివారానికి, ప్రతి 15 రోజులకొకసారైనా ఏదో ఒక పండుగ , వ్రతం, పూజ ఉంటుంది. తొలి ఏకాదశి నుంచి చాతుర్మాస్య వ్రతం ప్రారంభిస్తారు. దక్షిణాయనం ప్రారంభమయ్యేది ఈ మాసంలోనే. ఆషాడమాసంలో అందరు గోరింటాకు తప్పక పెట్టుకోవాలని ఆయుర్వేద శాస్త్రజ్ఞులు చెప్తారు.ఆషాఢ పూర్ణిమే గురు పూర్ణిమ. వ్యక్తికి జ్ఞానజ్యోతిని చూపినవాడు గురువైతే, లోకానికి జ్ఞానరాశిని అందించిన మహానుభావుడు వేదవ్యాసుడు. గురు పూర్ణిమ రోజున వేదవ్యాస మహర్షిని తమ గురువులలో చూసి వారిని ఆరాధిస్తారు.తెలంగాణలో గ్రామదేవతలకు ప్రతి ఇంటి నుంచి వైభవంగా నివేదన(బోనం) తీసుకెళ్ళి అర్పించి బోనాలు మొదలయ్యేది ఆషాఢంలోనే. సమస్త జగత్తుకు పరిపాలకుడైన పూరి జగన్నాథుడి రథ యాత్ర జరిగేది కూడా ఈ మాసంలోనే. అమ్మలుగన్న అమ్మ , ముగ్గురమ్మ మూలపుటమ్మ జగజ్జనీ సకల జీవులకు ఆహారం అందించిన శాకంబరీ దేవిగా దేశమంతటా దర్శనమిచ్చేది ఆషాఢంలోనే, ఈ మాసంలో శాకంబరీ నవరాత్రులు కూడా చేస్తారు.వైఖానస సంహిత ప్రకారం ఈ మాసంలో సప్తమాతృకలు , మహిషాసుర మర్దిని , దుర్గా దేవిని , భైరవ , వరహా , నారసింహుల యొక్క ఆరాధన తప్పక చేయాలి. కొత్తగా పెళ్ళైన వధువును పుట్టింటికి తీసుకువెళ్ళేది ఆషాఢ మాసంలోనే, ఆషాఢమాసంలో కొత్తగా పెళ్ళైన దంపతులను దూరంగా ఉంచుతారు. అమ్మాయిని పుట్టింటికి తీసుకువెళతారు. ఆషాఢమాసంలో స్త్రీనెలతప్పితే,9నెలల తరువాత అంటే వేసవి కాలంలో (మార్చినుంచి మేమధ్య కాలంలో) ప్రసవం జరుగుతుంది. సాధారణంగానే మన దేశంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. వేసవిలో మరింత విజృంభిస్తాయి, అప్పుడే పుట్టిన శిశువుకు ఈ వేడివాతావరణం బాగా ఇబ్బంది కలిగిస్తుంది.శిశువు ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తుంది. తల్లి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఇది తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు,అందుకే ఆషాఢమాసంలో కొత్త దంపతులను దూరంగా ఉంచుతారు. మాతశిశు సంక్షేమమే దేశసంక్షేమానికి తొలిమెట్టుఅన్నదిమనపూర్వీకులు ఆలోచన,అందుకే ఈ సంప్రదాయం. ఆషాఢ మాసంలో తొలకరి మొదలై వర్షాలు పడతాయి, ఇంట్లో అందరు వ్యవసాయ పనుల మీద పొలానికి వెళ్ళినా, కొత్తగా పెళ్ళైన జంట కలిసి గడపటానికి ఇష్టపడతారు. వ్యవసాయ కుటుంబాల్లో అందరు కలిసి పని చేయకపోతే , చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది. అందుకే కొత్త కోడలిని పుట్టింటికి పంపేస్తారు. కొత్త అల్లుడు అత్తవారింటి గడప తొక్కకూడదన్న సంప్రదాయం కూడా ఇందుకే వచ్చింది. శూన్యమాసం అంటే భయాలను కలిగించేందుకు వచ్చింది కాదు , శాస్త్రీయ కారణాలవల్ల ఆషాడాన్ని శూన్యమాసంగాపెద్దలు నిర్ణయించారు .

### మృతుల కుటుంబాలను

## పరామర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట,జూన్ 27(పీపుల్స్ డైరీ) :**మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామంలో కాంగ్రెస్ యువజన నాయకుడు జగన్‌తండ్రి ఇటీవల మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమప్రగాఢ సాను భూతి వ్యక్తం చేశారు. పెద్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకుడు ఎడ్లరాజు అత్తమ్మ ఇటీవలమృతిచెందగా వారికుటుంబసభ్యులనుపరామర్శించారు. కుటుంబ సభ్యుల ను మృతికి గలకారణాలను అడిగితెలుసుకున్నారు. రైతులకుటుంబాలకు అండగాఉంటానని ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌చైర్‌పర్సన్‌పుల్లూరిస్వప్నసదానందం,కాంగ్రెస్ నాయకులు దేశినీకోటి,సుంకరిరమేష్,గూడెంసారంగపాణి,పొనగంటిమల్లయ్య,ఎక్కేటి సంజీవరెడ్డి, రాచపల్లిసదయ్య,తిరుపతిరెడ్డిపోశెట్టి,రాజుఇతరకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నాడు మాటిచ్చాం నేడు నెరవేర్చాం

## ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం

**పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత**



**హుజురాబాద్ జూన్ 27(పీపుల్స్ డైరీ)** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాసపల్లి స్వరూప రవి దంపతుల నిరుపేద కుటుంబం వర్షాకాలంలో వాళ్ళు పడుతున్న ఇబ్బందులు చూసి ఆరోజు మేము స్పందించి,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇందిరమ్మ పథకంలో మీకు ఇల్లు ఇస్తామని చెప్పి మాటిచ్చాం. ఆ మాటలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల పథకం వాళ్లకు మంజూరు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా అధ్యక్షులు, మరియు మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు ఆరోజు ఇచ్చినటువంటి మాటను ఈరోజు నెరవేర్చి వారి ఇందిరమ్మ ఇళ్ల ద్వారా వాళ్ల సొందింటి కలను నెరవేర్చి ముగ్గు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి లబ్ధిదారులు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కి మరియు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలతకి కృతజ్ఞతలు తెలిపారు .

### కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్

## జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ



**భీమదేవరపల్లి జూన్ 27( పీపుల్స్ డైరీ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం జూలై7న జరిగే ఎమ్మార్పీఎస్ 31ఆవిర్భావ దినోత్సవాన్ని విజయ వంతం చేయడంలో భాగంగా భీమదేవరపల్లి మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ రేనుకుంట్ల బిక్షపతి ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 7న జరిగే 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కనివిని ఎరుగని రీతిలో,ఒక పండుగ వాతావరణం లో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గంఎంఆర్పిఎస్ఇంచార్జ్మాట్లవెంకటస్వామిమాదిగ,ఎంఎస్పిజిల్లా ఉపాధ్యక్షులు, వేల్పుల పాపమ్మ మాదిగ మాదిగ మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు ,సిక సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ,పులి కరుణాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు, సిక క్రాంతి మాదిగ గ్రామ ప్రధాన కార్యదర్శి ,సిక బాబు మాదిగ గ్రామ ప్రధాన కార్యదర్శి ,పులి వెంకటమ్మ మాదిగ,పులిరాధమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట బిజెపి నాయకులలిఆందోళన ఎంపీడీవో కు వినతి పత్రం**



**భీమదేవరపల్లి, జూన్ 27(పీపుల్స్‌డైరీ) :** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికీ కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సన్నిహితులకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులను వదిలి ఇందిరమ్మ కమిటీలకు ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వీరేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్,నాయకులు గుండెల్ని సదానందం,దొంగల వేణు,అంబీరు కవిత, బొజ్జపురి పృథ్వీరాజ్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,దొంగల రాణాప్రతాప్,సాయివంశీ, మహేష్,లక్కిరెడ్డిమల్లారెడ్డి,ములుగు సంపత్,బండారి కరుణాకర్, సింగం రాజేందర్, బైకని అఖిల్, గద్ద రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్,చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు అడుగడుగున జననీరాజనం

**50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం**

**150 పడకల ఆసుపత్రి,హుస్నాబాద్ కొత్తపల్లి**

**నాలుగు వరుసల రహదారి కి శంకుస్థాపన**







**హుస్నాబాద్,జూన్ 27,( పీపుల్స్ డైరీ):** హుస్నాబాద్‌కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహహుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లుతో కూడిన మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్‌కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హస్పిటల్ వరకు జరిగింది. హుస్నాబాద్‌లో 82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాల కు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం 11.50కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. హాస్పిటల్‌లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్ , ఐసీయూ,ఎన్‌బిఎస్‌యూ, ఓపీబ్లాక్, పోస్ట్‌నెటల్‌వార్డు, ఫార్మసీ, ల్యాబ్,ప్రసూతివిభాగాలకు ప్రారంభించారు. 77.20కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ-2)కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహాలు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహనయూనివర్సిటీలో ఇంజనీరింగ్‌కాలేజి తరగతులు హుస్నాబాద్‌లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తంచేశారు. 82. 00కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి, 77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. నూతనంగా 11.50 కోట్ల రూపాయలుతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశుఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించు కున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్‌కాలు వలపనులువేగంగా జరుగుతున్నాయన్నారు. తనని గెలిపించిన హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్నాని హుస్నాబాద్‌ను అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుంచుతానన్నారు. హుస్నాబాద్‌కి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజినీరింగ్ కాలేజీ ,టూరిజ్ ప్రాజెక్ట్ లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీతెలిపారు. మంత్రిదామోదర రాజనర్సింహ మాట్లాడుతూ హుస్నాబాద్‌కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ ను ప్రకటించారు. తెలంగాణ గొంతు తెలంగాణ హక్కును పార్లమెంట్‌లో యావత్ దేశానికి వినిపించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. గత 16 నెలల్లో హుస్నాబాద్ అభివృద్ధి ను చూస్తే పొన్నం ప్రభాకర్ ఏ ఒక్క శాఖను వదలరు.. నా హుస్నాబాద్ అని అభివృద్ధి నీ ఇక్కడికి తీసుకొస్తారనీ తెలిపారు. నా ప్రజల ఆరోగ్యం నా బాధ్యత నా ప్రభుత్వంబాధ్యత అనిఇక్కడికి పొన్నం ప్రభాకర్ హాస్పిటల్ తెచ్చారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యా, వైద్యం,నైపుణ్యం ఉండాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం లో 16 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేశామని అంతర్జాతీయ స్థాయిలో మన ఆడ బిడ్డలు నర్సులు ,డాక్టర్లు ఉండాలని కోరుకున్నారు. ఒకప్పుడు హుస్నాబాద్ నక్సల్ ప్రాంతం ,కమ్యూనిస్ట్ ప్రాంతం కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రాంతంగా మారిందని తెలిపారు. గత 50సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెరగలేదు. .కానీ ఇప్పుడు అదనంగా మాత శిశు హాస్పిటల్‌లో కలిసి 250 పడకలు వచ్చాయనీ హుస్నాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. .. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం నుండి ఆర్థిక విధ్వంసం ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నా మని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని తెలంగాణ అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకుపో తున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని 40 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని పేర్కొన్నారు. నెల రోజుల్లో సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి చేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు ఆర్థికంగా స్థిరత్వం ఉంటుందని తెలిపారు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమిగా అభివర్ణించారు. హార్టికల్చర్ పంటలు పండించాలని ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మంత్రికోమటిరెడ్డివెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. 77కోట్లతో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఫేజ్ 2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తా మన్నారు. సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారికి వారంరోజుల్లో మంజూరు అవుతుందని ,దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగునీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము తమంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ హేమావతి ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్,సిద్దిపేట గ్రంథాలయసంస్థచైర్మన్ లింగ మూర్తి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణం పనులు

**ఆగ మేఘాల మీద ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు**

**నేడు పీవీ 104వ జయంతి**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్**





**భీమదేవరపల్లి జూన్ 27( పీపుల్స్ డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం భారతరత్న, దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం ఆయన స్వగ్రామం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం పనులు నత్త నడకన సాగుతూ, అసంపూర్తిగా ఉన్నాయని, నేడు పివి జయంతి సందర్భంగా విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవానికి ఆగమేఘాల మీద ఏర్పాట్లు చేశారని,పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణం పనులు మొత్తం పూర్తిగా చేయకుండాఎలా ప్రారంభోత్సవం చేస్తారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణల పితామహుడు, తెలంగాణ ముద్దుబిడ్డ,భారతదేశ తొలి తెలుగు ప్రధానమంత్ర పీవీ నరసింహారావు తన జీవితం కాలం మొత్తం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసినటువంటి వ్యక్తి,కానీ కాంగ్రెస్ పార్టీ తనను అవమానపరిచి హేళన చేసిందన్నారు. మన దేశంఆర్థికంగా అత్యవసర పరిస్థితులలో ఉన్నప్పుడు పివి తన జ్ఞానాన్ని,మేధాశక్తిని ఉపయోగించి ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేశారన్నారు. ఐదు సంవత్సరాలు ఈదేశానికి సుపరిపాల నందించారు. నవోదయ పాఠశాలలకు పునాదులు వేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి పీవీ నరసింహారావు, భూ సంస్కరణల చట్టం ద్వారా మొదటగా తనకున్నటువంటి భూమినే పేద ప్రజలకు పంపిణీ చేసిన మహనీయుడన్నారు. 14 సంవత్సరాలు నిర్విరామంగా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలుగు నేలపై పుట్టినటువంటి పీవీకి గొప్ప గుర్తింపుగా జయంతి,వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అధికారి కంగా చేయాలని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నటు వంటి తెలంగాణ ఫాదర్ కెసిఆర్ అన్నారు. పీవీ 100వ జయంతి సందర్భంగా వంద రోజుల పుట్టినరోజు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరపాలని గత ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం చేసి దానికి కే కేశవరావు ను చైర్మన్‌గా నియమించి 100రోజుల పుట్టిన రోజు పండుగలను విజయ వంతం చేసిన ఉద్యమ పార్టీ భారత రాష్ట్ర సమితి అదే సందర్భంలో పీవీ పుట్టిన స్వ గ్రామమైన వంగర గ్రామంలో 11కోట్ల రూపాయలను వెచ్చించి తన జ్ఞాపకార్థం పీవీ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలని అప్పటి ప్రభుత్వం టూరిజం మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్‌చే శృతి వనం డిజైన్ చేసివంగరలో 2021లో ప్రారంభం చేసినార న్నారు. సమ్మక్క సారలమ్మ క్రాస్ రోడ్డు నుండి వంగర శృతి వనం వరకు డబల్‌రోడ్డు నిర్మాణపనులుపూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం శృతి వనాన్ని పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుని, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆగ మేఘాల మీద పనులను అసంపూర్తిగా చేస్తుందన్నారు.

### కాకతీయ విద్యా సంస్థలపై

## విద్యాశాఖ కమిషనర్‌కు పిర్యాదు

**సామాజిక కార్యకర్త - గట్టు సాయిరాం విద్యార్థుల**

**జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాకతీయ విద్యాసంస్థలు**




**జమ్మికుంట జూన్ 27(పీపుల్స్ డైరీ)...** అమాయకులైన విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూన్న కాకతీయ విద్యా సంస్థలుపేరుకే పెద్ద విద్యాసంస్థ అందులో జరిగేవి అన్ని పెద్ద మోసాలుకాకతీయ బ్రిలియంట్ పాఠశాల అని పేరు పెట్టి కృష్ణవేణి పాఠశాలలో అడ్మిషన్లు నమోదు చేస్తున్నారు కాకతీయ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న విద్యాధికారులు ఒకటి కాదు రెండు కాదు మొత్తం 698 అడ్మిషన్లతో మోసం లాభార్జనే ధ్యేయంగా తమకు నచ్చిన రీతిలో నడుస్తున్న కాకతీయ విద్యా సంస్థలుకాకతీయ బ్రిలియంట్ పాఠశాలకు పర్మిషన్ పత్రాలు వచ్చేదాకా పాఠశాల మూసివేయాలి జమ్మికుంట పట్టణంలో కృష్ణవేణి విద్యసంస్థ పేరు మీద కాకతీయ బ్రిలియంట్ విద్యాసంస్థ నడుస్తుంది అని అనేకసార్లు విద్యాధికారుల దగ్గరకి పోయినకూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా ఒక పక్క ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చెయ్యాలని చూస్తుంటే మరోపక్క ప్రైవేట్ పాఠశాలకు కొమ్ముకస్తున్న ప్రభుత్వ అధికారులు .ఈ విషయంపై గత 2024 - 2025 సంవత్సరంకి గాను మొత్తం 698 అడ్మిషన్లు యు డయాస్ ప్రభుత్వ ఆమోదిత వెబ్ సైట్‌లో కృష్ణవేణి పాఠశాల పేరు మీద ఉన్నాయి అయిన కూడా మమ్మల్ని అడిగేవారు లేరని ఈ సంవత్సరం అనగా 2025-2026 సంవత్సరం కూడా అదే పాఠశాల అనగా కృష్ణవేణి లో అడ్మిషన్లు నమోదు అయి ఉన్నాయి కానీ పాఠశాల బోర్డు పాఠశాల విద్యార్థుల దుస్తులు మరియు వ్యాన్లు మొత్తం కాకతీయ బ్రిలియంట్ పాఠశాల అని ఉన్నాయి ఇంత పెద్ద దోపిడి మరియు ప్రజా ధనాన్ని విద్యార్థుల పేరుతో అమాయకులైన తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారు ఇంత పెద్ద దోపిడి మోసం జరుగుతుంది అని ఆ పాఠశాలపై పలు మార్లు ఉన్నత అధికారులు అయిన జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా విద్యాధికారికి స్థానిక ఎంఈఓకు పిర్యాదులు చేసిన ఆ యొక్క పిర్యాదులు చెత్త బుట్టలకే పరిమితం అవుతున్నాయి తప్పా చర్యలు తీసుకునే అవకాశం లేదు. ఈ విషయంపై ఈ రోజు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అన్ని పూర్తి సాక్ష్యాధారాలతో పిర్యాదు చెయ్యడం జరిగింది. వెంటనే ఆ పాఠశాలపై చట్ట పరమైన చర్యలు తీసుకొని ఆ పాఠశాలను సీజ్ చేసి విద్యార్థులను మోసం చేసిన కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యంపై వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చెయ్యాలని కోరుతున్నాను ఈ విషయం పై త్వరలో జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పూర్తి ఆధారాలతో కేసు పెడతామని తెలియజేస్తున్నాము.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో పేదలకు అన్యాయం

## ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహామూర్తి

### విచారణ జరపాలని డిమాండ్



**నూగురు వెంకటాపురం, జూన్ 27(పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో నిరు పేద ఆదివాసీలకు అన్యాయం జరిగిందని ఆదివాసీ నవనిర్మాణ సేన(ఏఎన్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో భారీగా అవతవకలు జరిగినట్టు శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీలో వంద శాతం ఆదివాసీలు ఉన్నప్పటికీ కేవలం మూడు ఇల్లు మాత్రమే కేటాయించడంలో కాంగ్రెస్ నేతల కుట్ర ఉందన్నారు. గిరిజన గ్రామపంచాయతీలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకంత వివక్షత చూపిస్తుందని ప్రశ్నించారు. నూగూరు, తిప్పాపురం గిరిజన గ్రామపంచాయతీలకు ఇందిరమ్మ ఇల్లు ఒక్కటి కూడా కేటాయించక పోవడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పెత్తందారి విధానాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని యద్దేవా చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకు దారదత్తం చేశారని ఆరోపించారు. అసలైన పేదలకు ఇళ్ల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగినట్లు తెలిపారు. గిరిజన చట్టాలకు వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు ఇళ్ల కేటాయింపులు చేయడాన్ని ఖండించారు. అధికారుల చేత పలుమార్లు గ్రామా ల్లో సర్వేలు చేపించి, కేటాయింపులు మాత్రం కాంగ్రెస్ కార్యకర్తలకు చేశారని మండిపడ్డారు. గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలు వేసి పేసా చట్టాన్ని ఉల్లంఘించారని అన్నారు. వలస గిరిజనేతరులకు గిరిజన ప్రాంతంలో ఇల్లు కేటాయించడం రాజ్యాంగ వ్యతిరేఖ చర్య అన్నారు. సామాజిక వర్గాల వారీగా రాజ్యాంగ బద్దంగా ఎవరి వాటాలు వారికీ విభజించ బద్దాయని వివరించారు. గిరిజన ప్రాంతంలో గిరిజన ఉప ప్రణాళిక నిధులను వలస గిరిజనేతరులకు ఖర్చు చేయడం సరికాదన్నారు. ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేసి పేసా కమిటీల ద్వారా గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. బర్లగూడెం, తిప్పాపురం, నూగూరు గిరిజన గ్రామ పంచాయతీలకు తక్షణమే ఇళ్ల కేటాయింపులు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. మిగతా గ్రామపంచాయతీల్లో, ముప్పై నలభై ఇల్లు కేటాయించినట్లు తెలిపారు. షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించి, గిరిజన ఉప ప్రణాళిక నిధులను దుర్వినియోగం చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్ర న్యాయస్థానంలో త్వరలో కేసు వేయనున్నట్లు పత్రికా ముఖంగా తెలియజేసారు.

# జమా మసీదు కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ అఫ్జల్ పాషా



**ఏటూరునాగారం,జూన్27(పీపుల్స్‌డైరీ)** ఏటూరు నాగారం జామా మసీదు నూతన కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ అఫ్జల్ పాషా గెలుపొం దారు. శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన అధ్యక్షుడి బరిలో సిరాజ్, అఫ్జల్ పోటీ చేయగా ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 298 మంది ముస్లింలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇందులో సిరాజ్ (129) రాగా, అఫ్జల్ కు 169 ఓటింగ్ వేశారు. 42 ఓట్ల ఆధిక్యంతో అఫ్జల్ మసీదు కమిటీ అధ్యక్షుడిగా గెలుపొందారు. అనంతరం ముస్లింపెద్దలుశాలువాతో సత్కరించి అభినందనలుతెలిపారు. అఫ్జల్ మాట్లాడుతూ మసీదు అభివృద్ధికి, ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను అధ్యక్షుడిగా గెలిపించిన ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలుంటే అధికారులకు తెలియజేయండి

**చెన్నూరు ప్రజలకు మున్సిపల్ కమీషనర్ విన్నపం**



**చెన్నూరు,జూన్ 27(పీపుల్స్ డైరీ)** చెన్నూరు మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా ప్రజలు వార్డు ఆఫీసరుకు లేదా నేరుగా కార్యాలయంలో సమాచారం అందించాలని చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విన్నవించారు. 11వ వార్డులో నీటి సమస్య ఉన్నట్లుగా తమకు సమాచారం అందించకుండానే కొందరు వ్యక్తులు రాజకీయ లబ్ది కోసం మహిళలను మభ్యపెట్టి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడం సమంజసం కాదని, 11వ వార్డుకు చెందిన కొందరు వ్యక్తులు తమకు సమాచారం ఇవ్వకుండానే మున్సిపాలిటీ ఆదీనంలో ఉన్న బోరు పైపులను తీసివేసిన కారణంగానే వార్డులో నీటి సమస్య తలెత్తిందని, పైపులు తొలగించి సమస్యకు కారకులైన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని, మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి సమస్య తలెత్తినా నేరుగా సమాచారం అందిస్తే సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని, కావున పట్టణ ప్రజలు తమకు సహకరించి, మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ ప్రజలకు విన్నవించారు.


# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ టియు నాయకులు



**మేడ్చల్ జూన్ 27 (పీపుల్ డైరీ):-** బిఆర్ టియు యూనియన్ నాయకులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శుక్రవారం అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాణి ఇంజన్‌వాల్స్ బిఆర్‌టీయు యూనియన్ మెంబర్‌సుదర్శన్ కొడుకుపెళ్లి ఇటీవల జరగడంతో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి సుదర్శన్‌తో పాటు కొడుకు, కోడలుతో కలిశారు. కొత్తజంటకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిఆర్‌టీయు అధ్యక్షులు సంబు ప్రభాకర్, సుదర్శన్, వెంకటేశ్వరరావు, రాగుల శ్రీకాంత్, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులు తనిఖీ

## - సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ అధికారుల బృందం.. బియ్యం పంపిణీపై ఆరా



**గణపురం, జూన్ 27 (పీపుల్స్ డైరీ):** మండలంలోని రేషన్ షాపులను శుక్రవారం సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ జై ప్రకాష్, కమిటీ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని షాప్ నెంబర్ 3లో లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్న విధానం, రేషన్ బియ్యం నిలువలు, తదితర వివరాలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ బియ్యం అందించాలని లేనట్లయితే రేషన్ షాపులపై, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సెంట్రల్ కమిటీ సభ్యులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, స్థానిక తహశీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎమ్మార్వై దేవేందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యం అంటే బీసీలు..

# బీసీలంటే ఐకమత్యం అనేలా చాటాలి

**జిల్లేడు చౌదరి గూడ మండలం అధ్యక్షులు గా బోయ చెన్నయ్య ఎన్నిక.**

**బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పిలుపు.**





**రంగారెడ్డి,జూన్ 27(పీపుల్స్ డైరీ :** బీసీలు ఓట్లు వేయకపోతే ఇతర వర్గాల వాళ్ళు కనీసం వార్డు సభ్యులు గా కూడా గెలవలేరని, కావున బీసీలంతా కలసి కట్టుగా ఉండి మన బీసీల అభివృద్ధి కోసం పోరాడాలని,బీసీలలో సగ భాగం మహిళలను గెలివించుకోవాలని పిలుపునిచ్చారు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లేడు చౌదరి గూడ మండలం బీసీ సేన అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జివ్వా సుధాకర్‌లు హాజరయ్యారు.ఇందులో భాగంగా జిల్లేడు చౌదరి గూడ మండలం అధ్యక్షులుగా బోయ చెన్నయ్యను ఎన్నుకున్నారు.అనంతరం జాతీయ, జిల్లా,నియోజకవర్గం,టౌన్ అధ్యక్షులను సన్మానించారు.వీరితో పాటు మీడియా మిత్రులను కూడా సన్మానించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ,,, ఐకమత్యం అంటే బీసీలు..బీసీలంటే ఐకమత్యం అనేలా చాటాలని పిలుపునిచ్చారు.అరవై శాతం ఉన్న మన బీసీలుమనఓట్లు మనంవేసుకుంటే అధికారం మనదే అవుతుందన్నారు. రాజకీయంగా,సామజికంగా,విద్యాపరంగా ఎదగాలంటే బీసీలంతా కలిసి రావాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షులు పాలాది శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి భూషం నరేష్,టౌన్ అధ్యక్షులు మల్క పురం రవి,ప్రచార కార్యదర్శి రెడ్డి శ్రీను,అసెంబ్లీ బీసీసేన మహిళా అధ్యక్షులు బాస వరలక్ష్మి,ప్రధాన కార్యదర్శి సౌజన్య,ప్రచార కార్యదర్శి అసెంబ్లీ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్ నగర్ మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ,ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,జిల్లేడు చౌదరి గూడ మండలం మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బీసీ సేనలో అందరూ ఉన్నత పదవులు పొందాలి

**జిల్లా ఉపాధ్యక్షులు గా మేకల వెంకటేష్ నియామకం.**

**హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ,**

**జిల్లా అధ్యక్షులు శ్రీనివాస యాదవ్,ప్రధాన కార్యదర్శి సుధాకర్**



**రంగారెడ్డి,జూన్27(పీపుల్స్‌డైరీ) :** బీసీసేనలో అందరూ ఉన్నత పదవులు పొంది,రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ...రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ,జిల్లా బీసీ సేన అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్,ప్రధాన కార్యదర్శి జివ్వా సుధాకర్ లు హాజరయ్యారు.ఇందులో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులుగా మేకల వెంకటేష్ ముదిరాజ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులుగా శబాద్ రవి,నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గాసూరమోని బాలు ముదిరాజ్‌లను నియమిస్తూ నియామక పత్రాలుఅందజేసి, సన్మానించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించిజాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ... ఐకమత్యంతోనే అధికారం దక్కుతుందని,తద్వారా బీసీలుఅభివృద్ధి అవుతుందని అన్నారు. బీసీ సేనలో పని చేసే ప్రతీ ఒక్కరికి ఉన్నత పదవులలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షులు పాలాది శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి భూషం నరేష్,టౌన్ అధ్యక్షులు తంగెడుపల్లి శంకర్,కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, కోశాధికారి చందులాల్,టౌన్ ,ప్రచార కార్యదర్శిరెడ్డి శ్రీను, అసెంబ్లీ మహిళా అధ్యక్షులు బాస వరలక్ష్మి, జిల్లేడు చౌదరి గూడ మండలం మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సౌజన్య,ప్రచార కార్యదర్శి,అసెంబ్లీ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్ నగర్ మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ,ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,అసెంబ్లీ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, ప్రచార కార్యదర్శి చెరుకు మమత, సహాయ కార్యదర్శి ఏలురి వసంత,తదితరులు పాల్గొన్నారు.

# మండల రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించడమే మా ప్రధాన లక్ష్యం

## మన గ్రోమోర్ కంట్రోలర్ మేనేజర్ శ్రీనివాస్ న్యూ స్టోర్ ఆపరేషన్ రవీందర్



**సైదాపూర్ జూన్ 27 (పీపుల్స్ డైరీ )** మన గ్రోమోర్ ఎరువుల ఫర్టిలైజర్ విత్తనాల మందులు వాడడంలో సైదాపూర్ మండల రైతులు ఆసక్తిగా వాడడం వలన గమనించి సైదాపూర్ మండల కేంద్రంలో గ్రోమోర్ వ్యవసాయ ఎరువుల ఫర్టిలైజర్ల విత్తనాల షాపును శుక్రవారం ఉదయం రైతులు యజమానుల సమక్షంలో రిటైల్ ఏరియా కంట్రోలర్ మేనేజర్ శ్రీనివాస్ న్యూ స్టోర్ ఆపరేషన్స్ రవీందర్ చేతులమీదుగా ప్రారంభించారు ఈ అవకాశాన్ని సైదాపూర్ మండలంలో ఉన్న రైతులు వినియోగించుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది ఈ కార్యక్రమానికి సైదాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి సుష్మ ముఖ్య అతిథిగా పాల్గొనగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రోమోర్లు విత్తన గ్రోమోర్ లో తీసుకున్న విత్తనాలు మరియు ఎరువులు ఫర్టిలైజర్స్ మందులు నాణ్యతతో కూడిన మందులు ఉంటాయని ఆమె రైతులకు సూచించారు ఈఅవకాశాన్ని మండల రైతులు వినియోగించుకొని ఆర్థిక పంటలను పండించాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇంకా స్టోర్ మేనేజర్ చరణ్ కుమార్ అకౌంటెంట్ దాసరి ప్రశాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ వివిధ గ్రామాల రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వ్యర్థ జలాలు వాగులోకి వదులుతున్న వాహనాన్ని పట్టుకున్న గ్రామ మత్స్యకారులు




**మేడ్చల్ జూన్ 27 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ మున్సిపల్ పరిధిలో మేడ్చల్ నుండి శామీర్ పేట్ కి వెళ్లే వాగులో పూడూరు శివారు వద్ద శుక్రవారం ఉదయం సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ జలాలు వదులుతున్న వాహనాన్ని పట్టుకున్న పూడూరు గ్రామ మత్స్యకారులు. అనంతరం మున్సిపల్, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారి రాజేందర్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి విచ్చేసి వాగులోని నీటి శాంపిల్స్ ను సేకరించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలుగా నిర్ధారించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ అక్రమంగా వాగులో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలు వదిలిన వారికి రూ.5వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పూడూరు గ్రామ మత్స్యకారులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు తూతూ మంత్రంగా రూ.5వేలు జరిమానాలు వేసి చేతులు దులుపుకొని వాహనాలను వదిలిపెట్టకుండా పోలీసులకు ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు వాహనానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సీవరేజ్ బోర్డు పేరు ఏర్పాటు చేసుకొని సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ జలాల తరలింపు దందా చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై వాటర్ బోర్డ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యదేచ్ఛగా వాగులోకి సెప్టిక్ ట్యాంక్, పారిశ్రామిక వ్యర్థ జలాలు,మురుగు నీరు వదలడం వల్ల మత్స్య సంపదకు తీవ్ర ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్, మత్స్యశాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మేడ్చల్ నుండి శామీర్ పేట్ వెళ్లే వాగులో పారిశ్రామిక, రసాయన, సెప్టిక్ ట్యాంక్, మురుగునీటి వ్యర్థ జలాలు వదలకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు నీరుడి శ్రీరామ్, మర్రిచెట్టు మల్లేష్, నీరుడి శ్రీకాంత్, సాయి, చంద్రయ్య, మున్సిపల్ సిబ్బంది మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి





**వీణవంక జూన్ 27(పీపుల్స్ డైరీ)** మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన పిసిసి మెంబర్ కర్ర భగవాన్‌రెడ్డి. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు నిరుపేద కుటుంబా లకు ఈ పథకం చాలా ఉపయోగపడుతుంది ఈ ఇందిరమ్మ ఇళ్లలో రెండు బెడ్రూమ్ లు, ఒక కిచెన్, హాల్, రెండు బాత్రూమ్‌లు ఉన్నాయి. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆరు పథకాలను కూడా విజయవంతంగా పూర్తి చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ది అన్నారు. గత ప్రభుత్వం చేపట్టినటువంటి రేషన్ కార్డులను కూడా పేదలను గుర్తించి వారికి కూడా అందుబాటులో తీసుకొచ్చింది. అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మహేష్ ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ , ఇంచార్జ్ సెక్రెటరీ నరేష్, లబ్ధిదారులు దీపిక తండ్రి రవి,గట్టుశ్వేత,సతీష్, వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు మధుకర్ రెడ్డి,హరీష్,రాజుఉయ్యాల, ప్రశాంత్ , తిరుపతి పోతుల , వడ్డేపల్లి కొమురయ్య ఇందిరమ్మ ఇండ్ల కమిటి మెంబర్ ,గట్టు రమేష్ ప్రజలు పాల్గొన్నారు.

# కారోబార్ల ముందస్తు అరెస్టు



**భీమదేవరపల్లి జూన్ 27(పీపుల్స్ డైరీ) :** హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలం గ్రామ పంచాయతీ కారోబార్లు తమ డిమాండ్ల సాధన కోసం హైదరాబాదులోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో మండల పరిధిలో పనిచేస్తున్న కారోబార్లు హైదరాబాద్ వెళ్లకుండా ముల్క నూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మండల కారోబార్ల అధ్యక్షుడు నీలంకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కారోబార్ల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని,51 జిఓ రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వం కారోబార్ల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపుతూ అన్యాయం చేస్తుందన్నారు. తాము ఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహిస్తున్నామని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

# నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఒడితల ప్రణవ్



**వీణవంక జూన్ 27( పీపుల్స్ డైరీ )** మండలంలోని చల్లూరు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం కుమారస్వామి మనవరాలు నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, వీరి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు గంగాడితిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సోహెల్,సతీష్,కార్తీక్, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, షాబుద్దీన్, రాజయ్య పాలుగోన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం

**:ములుగు ప్రజల రుణం తీర్చుకుంటాం**
**అభివృద్ధి చేయడమే మా లక్ష్యం.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**




**ఏటూరునాగారం,జూన్27(పీపుల్స్‌డైరీ):** ములుగు నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని, అర్హులందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండల కేంద్రం నుండి జీవింతరావు పల్లి గ్రామం మీదుగా గణేష్ పల్లి వరకు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు విస్తరణ పనులు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను మహబూబా బాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ములుగు నియోజకవర్గానికి సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించనున్నారని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు ములుగును మున్సిపాలిటీగా, మల్లంపల్లి గ్రామాన్ని జేడిమల్లంపల్లిగా మండలంగా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. తాను ఎంపీ బలరాం నాయక్ కలిసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని, జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్‌సంపత్, పంచాయతీరాజ్ ఈఈఅజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించిన మంత్రులు



**కోహెడ,జూన్27(పీపుల్స్‌డైరీ)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో వీరెల్లి కొమురరెడ్డి 11 ఎకరాల విస్తీర్ణంలో మూడున్నర సంవత్సరాల నుండి సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటను రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఆయిల్ ఫామ్ వేసిన విధానం గురించి, ఇప్పటివరకు 15 టన్నుల ఆయిల్ ఫామ్ గెలలు కటింగ్ చేసి దాదాపు లక్ష 15 వేల లాభం అర్జించినట్టు, ఆయిల్ ఫామ్ సాగులో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రులకు రైతు తెలిపారు. కొత్తగా ఆయిల్ ఫామ్ వేసే రైతులకు ఒక మంచి మార్గదర్శకుడిగా రైతుని అభినందించారు.కార్యక్రమంలో సిద్దిపేటజిల్లాకలెక్టర్ హైమావతి, అదరజిల్లా అదనపుకలెక్టర్ గరీమాఅగ్రవాల్, డీఈవో రాధికడిహెచ్ఓ సువర్ణ పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి

# ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**వీణవంక జూన్ 27( పీపుల్స్ డైరీ)** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం 19 వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసినవారు.సింగతి సరోజన శ్రీనివాస్ మల్లారెడ్డిపల్లి ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ. ఇక్కడ స్వయంభూ వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుంది.పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులుగాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనంవడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి మాకు సహకరించాలని వారు అన్నారు.అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి8 గంటల నుండి10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అమ్మఫౌండేషన్‌మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెలసమ్మన్న ముదిరాజ్,గణేష్‌కళాబృందంఅధ్యక్షులు గోనెలపెద్దన్న ముదిరాజ్, గౌరవఅధ్యక్షులు కొలిపాక రామస్వామి, సభ్యులు బండారి సందీప్,కొలిపాక ఎల్లయ్య,యక్షగాన కళాకారుడు కర్రెస్వామి యాదవ్ కర్రె లచ్చయ్య,పూదరి సంపూర్ణ,గోనెల స్వరూప, సింగతి స్వరూప పాల్గొన్నారు.

## మంత్రుల రాక తో పండగ వాతావరణం



**కోహెడ జూన్ 27 (పీపుల్స్ డైరీ)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ వద్ద హుస్నాబాద్ పర్యటనకు వస్తున్న మంత్రులు దామోదర రాజనరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా హుస్నాబాద్ చేరుకున్న మంత్రులు 82 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రులు లాంఛనంగా ప్రారంభించారు. ఆస్పత్రిలో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్, ఐసియు, ఎస్బీఎస్, ఓపి బ్లాక్, పోస్ట్ నేటల్ వార్డు, ఫార్మసీ, ల్యాబ్ విభాగలను ప్రారంభించి పరిశీలించారు. కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. నలుగురు మంత్రుల పర్యటనతో హుస్నాబాద్ లో పండుగ వాతావరణం నెలకొంది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి

# పేదలకు వరం లాంటిది

**మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్ జూన్ 27 (పీపుల్ డైరీ):-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ గ్రామానికి చెందిన ఆకుల వెంకటేష్ 39500/- పుల్లవైన వెంకటేష్ 57500/- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు దాదాపు 700 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఖర్చు చేశారని రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. పార్టీలకు అతీతంగా బాధ్యులు ఎవరు వచ్చిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఖచ్చితంగా అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల అధ్యక్షులు రమణారెడ్డి, మేడ్చల్ మండల్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సల్ల వెంకటేష్ యాదవ్, లబ్ధిదారులు, పలువురు పాల్గొన్నారు.

## గర్భిణులకు,బాలింతలకు పోషకాహారం అందించాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ**



**శంకరపట్నం :27పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం మహిళలు, బాలింతలు, గర్భిణీల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, చట్టపరమైన హక్కులపై పలువురు అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ భాస్కర్ మాట్లాడుతూ, ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వర్షాకాలంలో పిల్లలకు వచ్చే వాంతులు, విరేచనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇలాంటి సందర్భాల్లో ఆశకార్యకర్త వద్దలభించే ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించాలని తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్ష చూపరాదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని అబార్షన్ చేయించుకోవాలని ఎవరైనా ఒత్తిడి చేస్తే వెంటనే 1098 నంబర్‌కు కాల్ చేయాలని స్పష్టం చేశారు.గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు.మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత మాట్లాడుతూ డి.హెచ్.ఈ.డబ్ల్యు సేవల గురించి, బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఆపద సమయంలో మహిళలు 181 (ఉమెన్ హెల్ప్‌లైన్),1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 14567 (వృద్ధుల హెల్ప్‌లైన్),1930(సైబర్‌క్రైమ్ టోల్ ఫ్రీనంబర్)వంటిహెల్ప్‌లైన్‌లను ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగాలని ఆమె ప్రోత్సహించారు.కార్యక్రమంలోహెల్త్ సూపర్‌వైజర్ అనిల్ కుమార్, ఏఎన్ఎం కనక లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్, పాల్గొన్నారు.

## యాదవులకు మంత్రివర్గంలో స్థానం

# కల్పించాలి జూన్ 30న ఆత్మగౌరవ సభ

**పీపుల్స్‌డైరీ:శంకరపట్నం:27**



యాదవులకు రాష్ట్ర మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని, వారిసమస్యలను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జూన్30, శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద 'ఆత్మగౌరవ సభ' నిర్వహించనున్నట్లు, ఆ వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొల్ల ఐలేష్ యాదవ్ తెలిపారు.శుక్రవారం శంకరపట్నం మండలం కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యాదవులకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. నామినేటెడ్ పదవులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఒకవేళ తమ డిమాండ్లు నెరవేరకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.యాదవులలో రాజకీయ చైతన్యంతీసుకురావాల్సిన అవసరాన్ని ఐలేష్‌యాదవ్ ఈసందర్భంగా ప్రస్తావించారు. యాదవ కార్పొరేషన్‌కు 10వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆయన ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గొల్ల కొమురయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కేశ బోయిన రవి యాదవ్, శంకరపట్నం మండలం ప్రధాన కార్యదర్శి కన్నబోయిన తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు సహకార సంఘాలే బాట

**జిల్లా సహకార అధికారి రామానుజాచార్య**

**సైదాపూర్ జూన్ 27(పీపుల్స్ డైరీ)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని పెర్కపల్లి గ్రామంలో అంతర్జాతీయ సహకార సంఘం 2025 కార్యక్రమంలో భాగంగా ముల్కనూర్ మహిళా సహకారడైరీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహకార సంఘం అధికారి రామానుజాచార్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా సాధికారత సాధించవచ్చని, పాల ఉత్పత్తి రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని గేదెలు, ఆవులను కొనుగోలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ రంగంలో మహిళలు చురుకైన పాత్ర పోషిస్తే, స్వావలంబనతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం బర్రె పాలు అధికంగా పోస్తున్న పాల ఉత్పత్తిదారిని లక్కర్సు పద్మ కు, ఆవులు అధికంగా పోస్తున్న పోతరాజు రాజమణి లకు పాల క్యాను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరీ సూపర్వైజర్ రవీందర్, రూట్ సూపర్వైజర్ ధనుశ్రీ, పెర్కపల్లి మహిళా పాల ఉత్పత్తిదారుల కేంద్రం అధ్యక్షురాలు స్వప్న, సెక్రెటరీ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థినికి 'గోల్డ్ మెడల్'




**రంగారెడ్డి, జూన్ 27(పీపుల్స్ డైరీ):** ఇటీవల పాలమూరుయూనివర్సిటీ ప్రకటించినగోల్డ్ మెడల్స్‌లలో రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థిని ముడుంబాయి హర్షిత గోల్డ్ మెడల్ సాధించడం విశేషం అని కళాశాల ప్రిన్సిపల్ భవాని శంకర్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా విద్యార్థిహర్షిత వారికుటుంబ సభ్యులకు కళాశాల యాజమాన్య,ప్రిన్సిపల్,,అధ్యాపకబృందం శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.

## మారక ద్రవ్యాల నియంత్రణ

## గురించి తల్లిదండ్రులకు అవగాహనఅవసరం

**ప్రిన్సిపాల్ మాలతి ఆధ్వర్యంలో మారక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహనా.**

**రంగారెడ్డి,జూన్ 27(పీపుల్స్ డైరీ) :** మారక ద్రవ్యాల నియంత్రణ గురించి తల్లిదండ్రులకు అవగాహనా అవసరమని సూచించారు ప్రిన్సిపాల్ మాలతి అన్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మారకద్రవ్య నియంత్రణ కార్యక్రమంను ప్రిన్సిపాల్ మాలతి ఆధ్వర్యంలో విద్యార్థులు,ఉపాధ్యాయ,అధ్యాపక బృందం సమక్షంలో నిర్వహించడం జరిగింది.విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆల్కహాల్,టాబ్లెట్స్,పొగాకు వీటిలో ఏదైనా అధిక మొత్తంలో తీసుకొనినా శరీర భాగాలు దెబ్బ తినే అవకాశం ఉంది అని విద్యార్థులకు తెలియజేశారు.కావున విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఈ మాదక ద్రవ్యాల నియంత్రణ కార్యక్రమాల గురించి తెలియజేయ వలసిందిగా సూచించారు.విద్యార్థులు చార్ట్ ద్వారా విద్యార్థులందరికీ తెలిసేలా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు అందరూ కలిసి మాదకద్రవ్యాలను ఉపయోగించడాన్ని అదుపులో ఉంచేలా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మాదకద్రవ్యాలను అధిక మొత్తంలో వినియోగించినటు వంటి వారి పరిస్థితి గురించి వారిని రీహబిటేషన్ సెంటర్స్కు మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ఈ డ్రగ్స్ వాడకం అనేది శరీరంలోని నాడీ కేంద్రం మీద నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపుతోందని కాబట్టి డ్రగ్స్ ని వాడకూడదని విద్యార్థులకు సూచించడం జరిగింది.

## మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌ని

# కలిసిన టిఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్ జూన్ 27(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినా చంద్ర ప్రకాష్ రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కమిషనర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి విష్ణు చారి, మాజీ కో ఆప్షన్ నవీన్ రెడ్డి , మండల ఈశ్వరయ్య, బి సి సెల్ అధ్యక్షుడు మండల రవి కుమార్, నర్సింగ్ గౌడ్, సందీప్ గౌడ్, నడికొప్పు నాగరాజు,ప్రతాప్, రాజ్ కుమార్, మల్లేష్, , ప్రభాకర్, చంద్రశేఖర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## ఎస్ ఎస్ జి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

**మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్**

**మేడ్చల్ జూన్ 27 (పీపుల్ డైరీ):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ పట్టణంలోని 22వ వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం గురించి అవగాహన కార్యక్రమంలో అలాగే నర్సరీ మరియు తడి చెత్త పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అదేవిధంగా డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పరిధిలో గల ఎస్ ఎస్ జి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రజల వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చర్చ సేకరించే పనులకు అందజేయాలని. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ జ్ఞానేశ్వర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామచందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

పీపుల్స్ డైరీ
కరీంనగర్
శనివారం, 28 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 55


# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ
- ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్





**ఖమ్మం, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు. ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.

విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టెందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్.రాజేందర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొనండి!

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్



మట్టెవాడ, జూన్ 27 (పీపుల్స్ డైరీ): జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆటో అండ్ ట్రాలీ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ లోని ఆటో యూనియన్ అడ్డా సమీపంలో తెలంగాణ ఆటో ట్రాలీ యూనియన్ డ్రైవర్స్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో జూలై 9 సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి యూనియన్ అధ్యక్షులు ఎండి.మహబూబ్ పాషా అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడుతూ

జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో ఆటో డ్రైవర్లు ట్రాన్స్పోర్ట్ రంగం డ్రైవర్లు పూర్తిగా ఆటోలను బందు చేసి సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్నారు అలాగే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాడని, వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు అనుబంధ సంఘాలతో పాటు ఆల్ ట్రేడ్ యూనియన్స్, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయని, అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఆటో ట్రాలీ డ్రైవర్లపై కఠిన షరతులు విధిస్తూ 10 సంవత్సరాలు జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లను కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106 (1) (2) ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు, డ్రైవర్ల లైసెన్సులు వాహన రిజిస్ట్రేషన్ లకు సైతం నూతన మోటార్ వాహన చట్టం 2019 ప్రకారం ప్రైవేటు ఏజెన్సీలకు ఇస్తారని అధిక ఫైన్ లు వేస్తారని డ్రైవర్లకు నష్టం చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ చట్టం ఆటో నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యేంతవరకు జరగబోయే పోరాటాలకు పెద్ద ఎత్తున కార్మికులు డ్రైవర్ల%శీ%దరూ సిద్ధంగా ఉండాలని జూలై 9 సమ్మెలో అన్ని రంగాల కార్మిక కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గున్నాల ప్రభాకర్, నాగపూరి వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు ఎస్.కె.దస్తగిరి, ఎంఏ.సలాం, ఎండి.మాషూఫ్, ఎస్.డి.యాకూబ్ పాషా, ఎండి. గగర్, ఎండి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పోలీస్ కమిషనర్

**ఖమ్మం, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిని ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఆపరేషన్ ముస్కాన్-10లో భాగంగా గతేడాది 79 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది అపరేషన్ స్మైల్ -11 కార్యక్రమం ద్వారా 53 వెట్టి చాకిరీ నుండి రక్షించి 44 మంది బాలలను తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలిపారు. మరో 9 మందిని రెస్క్యూ హోమ్ తరలించినట్లు తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, సత్యనారాయణ (డిఈఓ), విజయ భాస్కర్ రెడ్డి, (డిప్యూటీ కమిషనర్ ,కార్మిక శాఖ), టి. విష్ణు వందన (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్), డాక్టర్ చందన (నోడల్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్‌మెంట్), అనిత (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు) ఇన్స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

# రైతులకు మరింత చేరువగా మొగుళ్ళపల్లిలో మన గ్రోమోర్

మొగుళ్ళపల్లి జూన్27( పీపుల్స్ డైరీ) : మండలంలోని రైతులకు వ్యవసాయ సాగులో నాణ్యమైన ఉత్పత్తులను అందించేందుకు కోరమండల్ ఇంటర్ నేషనల్ లిమిటెడ్ మొగుళ్ళపల్లిలో మన గ్రోమోర్ సెంటర్ ను అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ భూపాలపల్లి ఎన్ రమేష్, మొగుళ్ళపల్లి మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి ప్రారంభించారు. మన గ్రోమోర్ స్టోర్‌కు రైతులనుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి 200 మంది స్థానిక ప్రగతిశీల రైతులు హాజరై పెద్ద ఎత్తున స్పందించారు. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏ డి ఏ భూపాలపల్లి ఎన్. రమేశ్ రైతులకు కంపెనీ అందిస్తున్న నూతన సేవలు నాణ్యమైన వ్యవసాయ పనిముట్లను ఆసక్తిగా పరిశీలించారు. స్టోర్ ప్రారంభం అనంతరం రైతులకు ఉచితంగా భూసార పరీక్ష, ఇంటికే ఎరువుల సరఫరా, డ్రోన్ స్ప్రే వంటి ఆధునిక వ్యవసాయ సేవల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోరమాండల్ ప్రతినిధి శివకోటి రెడ్డి మాట్లాడుతూ. రైతుల అభివృద్ధి మాలక్ష్యమని మొగుల్లపల్లిలో మన గ్రోమోర్ స్టోర్ ప్రారంభించడం ద్వారా ఈ ప్రాంత రైతులకు మరింత చేరువగా ఉన్నాం. సాగులో నాణ్యతను పెంచే ఆధునిక ఉత్పత్తులు, సేవలు అందించడం ద్వారా వారి ఆదాయాన్ని మెరుగుపర్చాలనే లక్ష్యంతో మేము ముందుకెళ్తున్నామని స్టోర్ ద్వారా లభించే ప్రధాన సేవలు డీఏపీ, యూరియా, పురుగుమందులు వంటి నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు ఉచిత భూసార పరీక్షలు ఇంటికే ఉచిత ఎరువుల సరఫరా సేవ డ్రోన్ స్ప్రే సాంకేతికత ద్వారా సమర్థవంతమైన పంట రక్షణ అని తెలిపారు. ప్రగతి శీల రైతులు స్పందిస్తూ. ఈ కొత్త స్టోర్ తమ సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి సీజన్‌లో మాకు నాణ్యమైన ఎరువులు, సలహాలు అవసరం. ఇలాంటి కేంద్రం ఉంటే మాకు ఎంతో మేలు జరుగుతుంది, ఈ స్థిరమైన వృద్ధి దిశగా కోరమాండల్ పడుతున్న ప్రతి అడుగు, స్థానిక వ్యవసాయ రంగాన్ని మరింత బలపరచాలనే లక్ష్యంతో జరుగుతోందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి బ్రాంచ్ మేనేజర్. ప్రతాప్, స్టోర్ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.



# మూడు మండలాల కన్వీనర్‌గా రవితేజ నియామకం



**చిట్యాల, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజె ఐజేయు చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి మూడు మండలాల కన్వీనర్ గా మండల ఆర్ బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజ ను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతల శ్యామ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న రవితేజను నియమించామని జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎన్నికైన రవితేజను తోటి జర్నలిస్టు మిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఐజేయు జిల్లా నాయకులు కాత్రేవుల ఐలన్న ప్రెస్ క్లబ్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ బుర్ర రమేష్ గుర్రపు రాజమౌళి సరిగోమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలి..

### హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్



**కేసముద్రం ,జూన్ 27:(పీపుల్స్ డైరి)** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ ఏఈ బొమ్మగాని అభినయ్ గౌడ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు వచ్చినటువంటి వారు మాత్రమే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్లానింగ్ ముగ్గు పోసిన అనంతరం గ్రామంలోని కార్యదర్శి ద్వారా ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 400పీట్ల నుండి 600 ఫీట్ల లోపు మాత్రమే ఇంటి నిర్మాణం చేపట్టాలని, ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు ఉచిత ఇసుక కూపన్లు మంజూరు చేయబడతాయని ఎటువంటి రుసుములు లేకుండా పూర్తిగా ఉచితంగా 8 ట్రాక్టర్లు అందజేయడం జరుగుతుందన్నారు. 150 బస్తాల సిమెంటు, 8 క్వింటాల స్టీల్ (సలాక), 20 ఎంఎం కంకర నాలుగు ట్రాక్టర్లు, 40 ఎంఎం కంకర రెండు ట్రాక్టర్లు, బేసుమెంటు రాయి మూడు ట్రాక్టర్లు , సిమెంట్ ఇటుకలు 2,150 లతో నిర్మాణం చేయాలని తప్పనిసరిగా గృహ నిర్మాణంలో టాయిలెట్ నిర్మాణం చేపట్టాలని, మేస్త్రీలు గోడ కొలతల ప్రకారం చదరపు అడుగుకి 300 చొప్పున మాత్రమే తీసుకోవాలని,ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

# సమ్మక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేత



చిట్యాల, జూన్ 27 (పీపుల్స్ డైరీ) : టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించిన రామ సమ్మక్క కుటుంబాన్ని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ నాయకులతో కలిసి శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. రాబోయే రోజుల్లో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులందరికీ చంద్రమౌళి మాదిగ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రుద్రారపు రామచంద్రం ఎమ్మెస్పి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మెస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ విసికె విముక్త చిరుతల పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మారపల్లి చిన్న రాయకొమూరు గ్రామ సభ్యులు బండ బిక్షపతి రామ యాకుబ్ కుటుంబ సభ్యులు రామ్ కృష్ణ కుమార్ రామ్ ధనుష్ రామ్ వర్ధన్ బొట్ల రవి రామ్ దేవేందర్ రామ్ ప్రశాంత్ బోట్ల కేశవులు బొట్ల అఖిల్ ఎలుకటి అన్వేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



ఆత్మకూర్, జూన్ 27 ( పీపుల్స్ డైరీ) : పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు గ్రామానికి చెందిన నాగెల్లి అనూష మధులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరవడంతో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, మాజీ పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వెల్దె వెంకటేశ్వర్లు, ఫ్యాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్, కాంగ్రెస్ నాయకులు నాగెల్లి కిరణ్, జన్నారపు కరుణాకర్, బరుపట్ల రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య, నాయకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన పరికపల్లి

**ఖమ్మం, జూన్ 27 (పీపుల్స్ డైరీ) :** కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన తెల్లూరి వెంకటేశ్వర్ల కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 29 వేల రూపాయల చెక్కుని, రొంటే వెంకట నరసమ్మ కి 58 వేల రూపాయల చెక్కుని అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఏమ్మెల్యే రాందాస్ నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని గ్రామాల్లో సీసీ రోడ్లు, అర్హులైన పెదలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం పెదల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతని రాబోయే రోజుల్లో అన్ని పథకాలు అమల్లోకి వస్తాయని అందరికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి చందు, ఇలాపాక వెంకటేశ్వర్లు, అర్జున్, తెల్లూరి ప్రకాష్, కిరణ్, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com